https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 7 | సంచిక 303 | కర్నూలు | శుక్రవారం, 15 మార్చి 2024 | పేజీలు 12 | వెల రూ. 5.00

Published from Kurnool | Vijayawada | Ananthapuramu | Kadapa | Chittoor | Nellore | Prakasham | East Godavari | West Godavari | Hyderabad



## నేటినుంచి టిజి అమలు

- మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

హనుమకొండ, మార్చి14(శ్రీచక్ర):

టీజీ పదంలో తెలంగాణ ఆత్మగౌరవం ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. తెలంగాణ రవాణా సంస్థలో ఇక టిఎస్ బదులు టిజి అని రానుందన్నారు. హనుమకొండ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియా తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యమ సమయంలో వాహనాల నెంబర్ ప్లేట్ పై ఏపీ బదులుగా టీజీ గా మార్చుకున్నాం. జూన్ 2 రాష్ట్రం విడిపోయే సమయంలో టీజీ అని గెజిట్ ఇస్తే గత ప్రభుత్వం టీఎస్ గా మార్చిందన్నారు పొన్నం. శుక్రవారం నుంచి ప్రతి బండి టీజీ అని రిజిస్ట్రేషన్ అవుతుందని అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. మరోవైపు ప్రమాదాలు జరగకుండా హెవీ వెహికల్స్ డ్రైవర్లకు మరోసారి ఫిట్ నెస్ టెస్టులు చేస్తామన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్. ఆర్టీసీ పరిరక్షణకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు పొన్నం. ఎలాంటి భారం లేకుండా ఆర్టీసీ నడుస్తోందన్నారు. టీఎస్ ఆర్టీసిని బలోపేతం చేసి..త్వరలో ఉద్యోగ నియామకాలు చేపడతున్నామన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్.

# పేదల భవిష్యత్‌పై చంద్రబాబు యుద్ధం

- కూటమి పేరుతో వస్తున్న వారి నిజస్వరూపం గుర్తించండి
- ప్రజాసంక్షేమం కొనసాగాలంటే వైకాపా గెలవాలి
- 14 ఏళ్లు సిఎంగా చంద్రబాబు చేసిందేమిటో చూడండి
- పవన్ కళ్యాణ్ ఓ మ్యారేజ్ స్టార్ మాత్రమే
- బనగానపల్లిలో ఇబిసి నేస్తం నిధులు విడుదల
- చంద్రబాబు, పవన్‌లపై ఘాటు జగన్ ఘాటు విమర్శలు




నంద్యాల, మార్చి14(శ్రీచక్ర):

పేదల భవిష్యత్తుపై యుద్ధానికి చంద్రబాబు కూటమి మరోసారి సిద్ధమైందని.. ఈ ఎన్నికల్లో ఓటు అనే దివ్యాస్త్రాన్ని వాళ్ల మీద జాగ్రత్తగా ప్రయోగించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు పిలుపు ఇచ్చారు. పేద ప్రజలకు చేస్తున్న సంక్షేమాన్ని కొనసాగిం చాలంటే వైకాపా మళ్లీ గెలవాల్సి ఉందన్నారు. బనగానపల్లెలో వైఎస్సార్ ఈబీసీ నేస్తం నిధుల విడుదల సందర్భంగా చంద్రబాబు, దత్తపుత్రుడు, ఎల్లో మీడియాపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మరోవంక.. మనకు ప్రతిపక్షంగా ఉన్న చంద్రబాబును, దత్తపుత్రుడిని చూడండి. వీరిద్దరి పేరు చెబితే అక్క చెల్లెమ్మలకు ఏం గుర్తుకొస్తుంది?. చంద్రబాబు పేరు చెబితే 14 సంవత్సరాలు, 3 సార్లు సీఎం అయిన వ్యక్తి పేరు చెబితే గుర్తొచ్చేది బాబు చేసిన వంచనలు గుర్తుకొస్తాయి. పొదుపు సంఘాల మహిళలకు చంద్రబాబు చేసిన దగా గుర్తుకొస్తుంది.? ఆయన చేసిన ఒక్కటంటే (మిగతా2లో..)

# అశ్లీల కంటెంట్ వ్యాప్తి

- 18 ఓటిటి ప్లాట్‌ఫామ్‌లపై కేంద్రం నిషేధం

న్యూఢిల్లీ, మార్చి14(శ్రీచక్ర):

కేంద్ర ప్రభుత్వం 18 ఓటిటి ప్లాట్‌ఫామ్స్‌పై నిషేధం విధించింది. అశ్లీల కంటెంట్‌ని ఎక్కువగా ప్రమోట్ చేస్తున్నందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు స్పష్టం చేసింది. ఓటీటీ ప్లాట్‌ఫామ్స్‌కి చెందిన 19 వెబ్‌సైట్‌లు, 10 యాప్స్, 57 సోషల్ మీడియా హ్యాండిల్స్‌ని బ్లాక్ చేస్తున్నట్టు వెల్లడించింది. దేశవ్యాప్తంగా ఈ నిషేధం వర్తిస్తుందని తేల్చి చెప్పింది. చాలా రోజులుగా కేంద్ర ప్రభుత్వం ఈ ఎ÷-లాట్‌ఫామ్స్‌కి హెచ్చరికలు జారీ చేసింది. అశ్లీల కంటెంట్‌ని తొలగించాలని ఆదేశించింది. అయినా స్పందించకపోవడం వల్ల ఇప్పుడు వేటు వేసింది. కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ మార్చి 12వ తేదీనే ఈ వేటు వేయాలని ఆదేశాలు జారీ చేసినట్టు కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. 10 యాప్స్‌ని వెంటనే బ్లాక్ చేయాలని తేల్చి చెప్పారు. ఇందులో గూగుల్ ప్లే స్టోర్‌లో 7 యాప్స్, యాప్‌స్టోర్‌లో మూడు యాప్స్ ఉన్నాయి. ఎనౌనీసపజీబితినీని ÷ుఇఃరనిన్గీ÷నీణా ంఇఃబి, 2000లోని నిబంధనల ప్రకారమే ఈ నిర్ణయం తీసుకున్నట్టు కేంద్రం వెల్లడించింది. సంబంధింత శాఖ అధికారులతో పాటు మహిళా హక్కుల నిపుణులను సంప్రదించిన తరవాతే ఈ నిషేధం విధించింది.



# ఏక్షణంలోనైనా ఎన్నికల షెడ్యూల్

- కసరత్తు చేస్తున్న కేంద్ర ఎన్నికల సంఘం




న్యూఢిల్లీ, మార్చి14(శ్రీచక్ర):

లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ విడుదలకు సమయం ఆసన్నమైంది. భారత ఎన్నికల సంఘం ఒకటి రెండు రోజుల్లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఎన్నికల నోటిఫికేషన్ వివరాలు ప్రకటించే అవకాశం ఉందంటూ జాతీయ మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. నేడో, రెపో షెడ్యూల్ ప్రకటించవచ్చని పేర్కొంటున్నాయి. ప్రకటన తేదీల్లో మార్పు ఏమైనా ఉన్నా ఈ వారంలో షెడ్యూల్ విడుదల కావడం ఖాయమంటూ రిపోర్టులు పేర్కొంటున్నాయి. కాగా లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్‌తో పాటు ఆంధ్రప్రదేశ్, పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను కూడా వెలువడనుంది. జమ్మూకాశ్మీర్‌లో ఎన్నికల సన్నద్ధతపై ఎన్నికల సంఘం బృందం పరిశీలన అనంతరం నోటిఫికేషన్ వెలువడాల్సి ఉందని, అయితే ఎన్నికల సంఘం బుధవారం జమ్మూకాశ్మీర్‌లో పర్యటించడంతో ఇక నోటిఫికేషన్ వెలువడడమే తరువాయి అని జాతీయ మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. కాగా సెప్టెంబర్ 30, 2024లోగా జమ్మూ కాశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించి, రాష్ట్ర హోదాను వీలైనంత త్వరగా పునరుద్ధరించాలంటూ సుప్రీంకోర్టు గతేడాది కేంద్ర ప్రభుత్వానికి సూచించింది. ఈ నేపథ్యంలో అక్కడి పరిస్థితులను పరిశీలించేందుకు ఎన్నికల సంఘం బృందం బుధవారం అక్కడ పర్యటించింది. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. భద్రతా పరిస్థితిని సమీక్షించిన అనంతరం జమ్మూ కాశ్మీర్‌లో లోక్‌సభ ఎన్నికలు, అసెంబ్లీ ఎన్నికలను ఒకేసారి నిర్వహించాలా? లేక వేర్వేరుగా నిర్వహించాలా? అనే దానిపై ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకుంటుందని వెల్లడించారు.

# రాష్ట్రపతి ముర్ముకు చేరిన జమిలి వివరాలు

- 18,629 పేజీల నివేదిక అందచేసిన కోవింద్
- 190 రోజుల పాటు వివిధ వర్గాల నుంచి అభిప్రాయ సేకరణ
- రాష్ట్రపతిని కలిసి నేవదిక అందించిన రామ్‌నాథ్ కోవింద్

న్యూఢిల్లీ, మార్చి14(శ్రీచక్ర):

సమిలి ఎన్నికలపై అధ్యయనం జరిపిన కోవింద్ కమిటీ తన నివేదికను రాష్ట్రపతి ద్ంరౌపది ముర్ముకు అందచేసింది. ఒకే దేశం.. ఒకే ఎన్నికలు పేరిట దేశంలో అన్నిరకాల ఎన్నికలను ఒకేసారి నిర్వహించాలనే ప్రతిపాదనపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో ఏర్పాటైన ఉన్నతస్థాయి కమిటీ అధ్యయనం జరిపింది. ఈ నివేదికను గురువారం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు సమర్పించింది. గురువారం ఉదయం కోవింద్ సహా కమిటీ సభ్యులు రాష్ట్రపతి భవన్‌కు వెళ్లారు. జమిలి ఎన్నికలపై 18,629 పేజీల నివేదికను ప్రథమ పౌరురాలికి అందజేశారు. దాదాపు 190 రోజుల పాటు ఈ అంశంపై కమిటీ అధ్యయనం జరిపింది. పలు రంగాల నిపుణులతో విస్తృత సమావేశాలు నిర్వహించింది. ప్రజల నుంచి కూడా సలహాలు, సూచనలు స్వీకరించింది. అనంతరం నివేదికను రూపొందించింది. లోక్‌సభ, శాసనసభ, స్థానిక సంస్థల ఎన్నికలు ఏకకాలంలో నిర్వహించాలంటే రాజ్యాంగంలో కనీసం ఐదు ఆర్టికల్స్‌ను సవరించాలని కమిటీ తమ నివేదికలో సూచించినట్లు తెలుస్తోంది. మూడుస్థాయిల ఎన్నికలకు ఉమ్మడిగా ఓటర్ల జాబితా ఉండాలని అందులో పేర్కొన్నట్లు సమాచారం. ఏకకాల ఎన్నికల నిర్వహణపై గత కొన్నేళ్లు గా బలంగా ప్రచారం చేస్తున్న మోదీ సర్కారు.. 2023 సెప్టెంబరులో దీనిపై కమిటీని ఏర్పాటు చేసింది. కమిటీ ఛైర్మన్‌గా మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌ను నియమించింది. కేంద్ర మంత్రి అమిత్‌షా, లోక్‌సభలో విపక్షనేత అధిర్ రంజన్ చౌదరి, గులాం నబీ ఆజాద్, 15వ ఆర్థిక సంఘం మాజీ ఛైర్మన్ ఎన్‌కే సింగ్, లోక్‌సభ మాజీ సెక్రెటరీ జనరల్ సుభాష్ కశ్యప్, సీనియర్ న్యాయవాది హరీశ్ సాల్వే, మాజీ చీఫ్ విజిలెన్స్ కమిషనర్ సంజయ్ కొఠారీలను కమిటీలో సభ్యులుగా చేర్చింది.ప్రత్యేక ఆహ్వానితుడిగా కేంద్రమంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్, కమిటీ సెక్రెటరీగా కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి నితిన్ చంద్రలకు బాధ్యతలు అప్పగించింది. 'ఒకే దేశం...ఒకే ఎన్నిక' అంశంపై లా కమిషన్ కూడా తమ నివేదికను దాదాపు సిద్ధం చేసినట్లు తెలిసింది. జమిలి ఎన్నికల కోసం రాజ్యాంగంలో ప్రత్యేకంగా ఒక అధ్యాయాన్ని చేర్చాలని లా కమిషన్ సూచించే అవకాశం ఉందని సమాచారం. 2029 నాటికి ఏకకాల ఎన్నికల నిర్వహణ వీలయ్యేలా చేసేందుకు అవసరమైన మార్గసూచీని లా కమిషన్ ప్రభుత్వానికి అందజేయవచ్చని తెలుస్తోంది.దేశంలో జమిలి ఎన్నికల నిర్వహణ సాధ్యాసాధ్యాలపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో ఏర్పాటైన ఉన్నత స్థాయి కమిటీ అధ్యాయనం పూర్తయ్యింది. దేశంలో ఏకకాలంలో లోక్‌సభ, అసెంబ్లీ, మున్సిపాల్టీ, పంచాయతీ ఎన్నికల నిర్వహణకు గల సాధ్యాసాధ్యాల పరిశీలనకు మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో కమిటీ ఏర్పాటైన విషయం తెలిసిందే. ఈ కమిటీ ఒకే దేశం-ఒకే ఎన్నిక నినాదంతో జమిలి ఎన్నికల నిర్వహణ మనదేశంలో ఎంతవరకు సాధ్యం, ఇతర అంశాలపై వివిధ వర్గాల నుంచి సమాచారం, అభిప్రాయాలు సేకరించింది.



# సిఏఏను వెనక్కి తీసుకునే ప్రసక్తి లేదు

- ఇది ఎవరికీ వ్యతిరేకం కాదన్న హోమంత్రి
- విపక్షాల వాదనల్లో అర్థం లేదన్న అమిత్ షా
- 370 ఆర్టికల్ రద్దు సమయంలోనూ ఇలాగే చేశారి విమర్శలు

**న్యూఢిల్లీ, మార్చి14(శ్రీచక్ర):**

సీఏఏను ఎప్పటికీ వెనక్కి తీసుకోబోమని హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. రాజ్యాంగం ప్రకారం ఏ దేశ ముస్లింలైనా భారతీయ పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. సార్వత్రిక ఎన్నికల వేళ కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ)పై ప్రతిపక్షాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ప్రతిపక్ష కాంగ్రెస్ సహా తృణమూల్, సీపీఐ, ఆప్, సమాజ్‌వాదీ, డీఎంకే తదితర పార్టీలు ఈ చట్టాన్ని ఇప్పటికే వ్యతిరేకించాయి. తమ రాష్ట్రాల్లో ఈ చట్టాన్ని అమలు చేయబోమని స్పష్టం చేస్తున్నాయి. ఈ చట్టాన్ని కేంద్రం వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్లు కూడా వెల్లువెత్తున్నాయి. పలువురు ఈ చట్టానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నిరసనలు తెలుపుతున్నారు. ఈ నేపథ్యంలో సీఏఏ అంశంపై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా స్పందించారు. సీఏఏను ఎప్పటికీ వెనక్కి తీసుకోబోమని హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. రాజ్యాంగం ప్రకారం ఏ దేశ ముస్లింలైనా భారతీయ పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అయితే, ఇప్పుడు తీసుకొచ్చిన చట్టం మాత్రం విభజన కారణంగా పాకిస్థాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్ దేశాల్లో మతపరమైన హింసను ఎదుర్కొంటూ భారతదేశానికి రావాలని నిర్ణయించుకున్న ముస్లిమేతర మైనారిటీల కోసం ఉద్దేశించినదని షా వెల్లడించారు. ఇదే సందర్భంలో విపక్షాలపై అమిత్ షా తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రతిపక్షాలకు ఏ పనీ లేదని అన్నారు. సర్జికల్ స్ట్రైక్స్, ఎయిర్ స్ట్రైక్స్‌ను కూడా స్వార్థ రాజకీయాల కోసం చేసినట్లు వారు విమర్శిస్తుం టారని వ్యాఖ్యానించారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా చర్యలు తీసుకోకూడదా..? అని షా ప్రశ్నించారు. ఆర్టికల్ 370 రద్దును కూడా రాజకీయ లబ్ది కోసం చేసినట్లు ప్రతిపక్షాలు పేర్కొన్నాయని అమిత్ షా మండిపడ్డారు. తాము అధికారంలోకి వస్తే చట్టాన్ని ఉపసంహరిస్తామని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారని అన్నారు. వారు ఎన్నటికీ అధికారంలోకి రాలేరని, మోదీ సర్కారు తీసుకొచ్చిన ఈ చట్టాన్ని రద్దు చేయడం అసాధ్యమని షా పేర్కొన్నారు. భారత పౌరసత్వం కోసం అందరికీ తలుపులు తెరిచే ఉన్నాయని ఈ సందర్భంగా అమిత్ షా పేర్కొన్నారు. సీఏఏ రాజ్యాంగ విరుద్ధమని విపక్షాలు చేస్తున్న వాదనలో వాస్తవం లేదన్నారు. అది ఆర్టికల్ 14కు ఎలాంటి భంగం కలిగించదని వెల్లడించారు. ఈ చట్టంపై దేశవ్యాప్తంగా అవగాహన కల్పిస్తామని తెలిపారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకొన్నది. నాలుగేండ్ల కిందట ఆమోదం పొందిన వివాదాస్పద పౌరసత్వ సవరణ చట్టం-2019 (సీఏఏ)ను తాజాగా అమల్లోకి తీసుకొచ్చింది. ఈ మేరకు సోమవారం సాయంత్రం నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే అర్హులైన వారు భారత పౌరసత్వం కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు వీలుగా ఓ పోర్టల్‌ను కూడా ప్రారంభించారు. వెబ్ పోర్టల్‌ను కేంద్ర హోంమంత్రిత్వ శాఖ మంగళవారం అందుబాటులోకి తెచ్చింది.

# డికె శివకుమార్‌తో మల్లారెడ్డి భేటీ

- కొడుకుతో కలసి ప్రత్యేకంగా చర్చలు
- కాంగ్రెస్‌లో చేరుతారన్న ప్రచారం జోరు
- నేడు ప్రియాంకతో భేటీ అయ్యే చాన్స్

**బెంగళూరు, మార్చి14(శ్రీచక్ర):**

లోక్ సభ ఎన్నికల వేళ బీఆర్ఎస్ పార్టీకి షాకుల మీద షాకులు తగులుతున్నాయి. ఒక్కొరి వెంట ఒకరు కారు దిగుతూ అధికార పార్టీ హస్తంతో దోస్తీ కడుతున్నారు. ఇప్పటికే పలువురు సిట్టింగ్ ఎంపీలతో పాటు మాజీలుగా మారిన పలువురు కీలక నేతలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. తాజాగా మాజీ మంత్రి, ప్రస్తుత మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మల్లారెడ్డి కాంగ్రెస్ నేత డీకే శివకుమార్ తో కలిసిన ఫొటో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. కర్నాటక కాంగ్రెస్ నేత డికె శివ కుమార్‌తో మల్లారెడ్డి, భద్రారెడ్డి భేటీ ఆసక్తిగా మారింది. బెంగళూరులో డికెను మల్లారెడ్డి, ఆయన కుమారుడు భద్రారెడ్డి కలిశారు. ఇటీవల ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డిని మల్లారెడ్డి కలిసిన విషయం తెలిసిందే. కొన్ని రోజులుగా మల్లారెడ్డి పార్టీ మారుతారన్న ప్రచారం జరుగుతోంది. మల్లారెడ్డి కాంగ్రెస్‌లో చేరితే మల్కాజ్‌గిరి పార్లమెంట్ టికెట్ తన కుమారుడికి ఇవ్వాల్సిందిగా కోరుతున్నట్లు సమాచారం. బిఆర్ఎస్ నుంచి పోటీ చేసేందుకు మల్లారెడ్డి కుమారుడికి ఆ పార్టీ అధినేత కెసిఆర్ ఆఫర్ ఇచ్చినట్టు సమాచారం. ఐనా తండ్రీ కుమారులు కాంగ్రెస్ అగ్రనేత డికె శివ కుమార్‌ను కలవడం రాజకీయంగా కలకలం సృష్టిస్తోంది. దీంతో పార్టీకి ఎంతో నమ్మిన బంటుగా ఉండే మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత మల్లారెడ్డి త్వరలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్నట్లు స్పష్టం అయ్యింది. ఇప్పటికే కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌ని మల్లారెడ్డి, మరో నేత మర్రి రాజశేఖర్ రెడ్డి గురువారం కలిసినట్లు తెలుస్తోంది. బెంగళూరులోని ఓ హోటళ్లో డీకే శివకుమార్‌తో మంతనాలు జరిపారు. కాంగ్రెస్‌లో చేరేందుకు ఇరువురు దాదాపు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో మల్లారెడ్డి కుటుంబ సభ్యులు శుక్రవారం ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ అపాయింట్మెంట్ కోరారు. దీన్ని బట్టి అతి త్వరలోనే మల్లారెడ్డి కాంగ్రెస్‌లో చేరడం ఖాయంగా కనిపిస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తరువాత బీఆర్ఎస్ నేతలు వరుసగా కాంగ్రెస్, బీజేపీలోకి జంప్ అవుతున్నారు. దీంతో రానున్న లోక్ సభ ఎన్నికలనాటికి బీఆర్ఎస్ మనుగడే ప్రశ్నార్థకంగా మారుతోంది.

# చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరిన కర్నూల్ ఎంపీ సంజీవ్ కుమార్



**అమరావతి, మార్చి 24(శ్రీచక్ర):**

కర్నూలు ఎంపీ సంజీవ్ కుమార్ టీడీపీలో చేరారు. టీడీపీ అధినేత చంద్రబాబు సమక్షంలో గురువారం పార్టీలో చేరారు. పసుపు కండువా కప్పి సంజీవ్ కుమార్ ను చంద్రబాబు పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. సంజీవ్ కుమార్ తో పాటు పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ ప్యాలకుర్తి రమేష్, వెంకాయపల్లె ఆలయ చైర్మన్ బేతం కృష్ణుడు, వాల్మీకీ సంఘం నాయకులు ముండ్ల శేఖర్, తలారికృష్ణ, ఎన్జీవో మాజీ నాయకులు కుబేర స్వామి, నరసింహులు, శాంతకుమారి, తదితరులు చేరారు.

# పేదల భవిష్యత్‌పై చంద్రబాబు యుద్ధం





**(మొదటి పేజీ తరువాయి..)**

ఒక్క మంచీ గుర్తుకురాదు. ఒక్క స్కీము కూడా గుర్తుకురాని పరిస్థితి. దత్తపుత్రుడి పేరు చెబితే వివాహ వ్యవస్థను భ్రష్టు పట్టించే ఓ మోసగాడు గుర్తుకొస్తాడు. ఏదేండ్లకోకసారి కార్లు మార్చినట్లుగా భార్యలను మార్చే ఒక మ్యారేజీ స్టార్, ఓ వంచకుడు గుర్తుకొస్తాడు. ఒకరికి విశ్వసనీయత లేదు. మరొకరికి విలువలు లేవు. వీరు మూడు పార్టీలుగా కూటమిగా ఏర్పడి ఈరోజు మీ బిడ్డ మీదకు యుద్ధానికి వస్తున్నారు.. కాదు కాదు.. మూడు పార్టీలుగా కూటమిగా ఏర్పడి పేదవాడి భవిష్యత్ మీద యుద్ధానికి వస్తున్నారని హెచ్చరించారు. దేవుడి దయతో ఈరోజు మరో మంచి కార్యక్రమం ఇక్కడ బనగానపల్లె నుంచి చేస్తున్నాం. ఆర్థికంగా వెనుకబడిన ఓసీ అక్కచెల్లెమ్మలు, వారి కుటుంబాలకు కూడా మంచి చేస్తూ ఈరోజు మనందరి ప్రభుత్వం అమలు చేస్తున్న వైఎస్సార్ ఈబీసీ నేస్తం అనే ఈ పథకంతో 45నుంచి 60 సంవత్సరాల వయసులో ఉన్న నా అక్కచెల్లెమ్మలందరికీ రెడ్డి, కమ్మ, ఆర్యవైశ్య, క్షత్రియ, వెలమ, బ్రాహ్మణ.. తదితర ఓసీల్లో ఉన్న అక్కచె÷-లలెమ్మలకు కూడా ఆర్థిక స్వావలంబన కలిగిస్తూ ఏటా రూ.15,000 చొప్పున వరుసగా చేయి పట్టుకుని నడిపిస్తూ మూడేళ్లపాటు సహాయం అందించే కార్యక్రమంమే ఈ వైఎస్సార్ ఈబీసీ నేస్తం అన్నారు. పేదరికానికి కులం ఉండదు. పేదవాడు ఎక్కడ ఉన్నా కూడా వారికి తోడుగా ఉండగలిగే మనసు ప్రభుత్వంలో ఉన్న పెద్దలకు ఉండాలి. ఆదుకునే గుణం ఉండాలి, తోడుగా నిలబడాలి అనే ఆరాటం ఉండాలి. వైఎస్సార్ ఈబీసీ నేస్తంగానీ, వైఎస్సార్ కాపు నేస్తంగానీ మేనిఫెస్టోలో పెట్టినవి కావు. అయినా వారికి త తోడుగా ఉండాలని, పేదరికం వల్ల వారు ఇబ్బంది పడే పరిస్థితి రాకూడదని వారి కోసం కూడా అడుగులు వేసిన ప్రభుత్వం మీ బిడ్డ ప్రభుత్వం. ఈరోజు వైఎస్సార్ ఈబీసీ నేస్తం ద్వారా 4,19,528 మంది నా అక్కచె÷-లలెమ్మలకు 629 కోట్లు వారి ఖాతాల్లోకి నేరుగా జమ చేయనున్నాం. ఈరోజు జమ చేస్తున్న ఈ సొమ్ముతో కలుపుకొంటే మూడు దఫాల్లో 4,95,269 మంది అక్కచె÷-లలెమ్మలకు మంచి జరిగిస్తూ రూ.1877 కోట్లు వైఎస్సార్ ఈబీసీ నేస్తం ద్వారా మంచి చేయగలిగాం అని అన్నారు. ఈబీసీ నేస్తం పథకంలో కొత్తగా ఆర్థిక సాయం అందుకుంటున్న

అక్కచెల్లెమ్మలు 65618 మంది అయితే, 107824 మంది నా అక్కచెల్లెమ్మలు ఇదే ఈబీసీ నేస్తం రెండు సార్లు పొందారు. 3,21,827 మంది మొత్తంగా మూడు సార్లు వైఎస్సార్ ఈబీసీ నేస్తం ద్వారా లబ్ది అందుకున్నారు. వరుసగా ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా తోడుగా నిలుస్తూ చేయిపట్టుకుని నడిపించగలిగితే, ఈ డబ్బులతో వ్యాపారం చేసుకునే పరిస్థితి ఉంటుంది. తమ కాళ్లపై తాము నిలబడే పరిస్థితి ఉంటుంది. వారి కుటుంబాలన్నీ బాగు పడే పరిస్థితి వస్తుంది.? ఈ వ్యాపారంతో నెలనెలా కనీసం 610 వేలు అదనంగా ఆదాయం వచ్చే పరిస్థితి వస్తుంది. వైఎస్సార్ చేయూత ద్వారా 4560 సంవత్సరాల వయసున్న నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనార్టీ అక్కచె÷-లలెమ్మలకు మంచి జరిగిస్తూ వైఎస్సార్ కాపు నేస్తం ద్వారా 4560 సంవత్సరాల వయసున్న కాపు అక్కచె÷-లలెమ్మలకు అండగా నిలబడటం, ఆర్థిక సాధికారతకు సహకారం అందిస్తున్నట్లుగానే వైఎస్సార్ ఈబీసీ నేస్తం ద్వారా ఓసీ కుటుంబాల అక్కచె÷-లలెమ్మలకు అండగా ఉంటున్నాం. మంచి జరిగిస్తూ ఒక చేయూత ద్వారానే నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనార్టీ అక్కచె÷-లలెమ్మలకు దాదాపుగా 33,14,000 మందికి మంచి జరిగిస్తూ అడుగులు పడ్డాయి. వైఎస్సార్ కాపు నేస్తం ద్వారా 4,64,000 మందికి మంచి జరిగిస్తూ అడుగులు పడ్డాయి. వైఎస్సార్ ఈబీసీ నేస్తం ద్వారా 4,95,000 మందికి మంచి జరిగించాం. మొత్తంగా 4560 సంవత్సరాల మధ్య వయసులో ఉన్న అక్కచె÷-లలెమ్మలు 44,74,000 మందికి మంచి జరిగిస్తూ ఈ 58 నెలల కాలంలో అడుగులు పడ్డాయి. అక్కచెల్లెమ్మలకు, అవ్వాతాతలకు ఇచ్చే పెన్షన్ గానీ, అమ్మ ఒడి, వైఎస్సార్ చేయూత, ఆసరా, సున్నా వడ్డీ, చేయూత, కాపు నేస్తం, ఈబీసీ నేస్తం, ఇళ్ల పట్టాలపంపిణీ, అక్కచె÷-లలెమ్మల పేరిటే రిజిస్ట్రేషన్, ఇళ్లు కట్టించే కార్యక్రమం, విద్యా దీవెన, వసతి దీవెన.. ఇవన్నీ కూడా నా అక్కచె÷-లలెమ్మలు బాగుండాలి, కుటుంబాలు బాగుండాలని ఎక్కడా కూడా కులం చూడటం లేదు, వర్గం, మతం, ప్రాంతం, చివరకు ఏ పార్టీకి ఓటు వేశారనేది కూడా చూడటం లేదు? అర్హత ఉంటే చాలు.. ప్రతి అక్కచె÷-లలెమ్మకూ తోడుగా ఉంటూ ఎక్కడా లంచాలు, వివక్షకు చోటు లేకుండా నేరుగా అక్కచె÷-లలెమ్మలకు తోడుగా ఉంటూ అడుగులు వేస్తున్నాం. అవ్వాతాతలు, అక్కచె÷-లలెమ్మలు, రైతన్నలు, అందరి ఆత్మగౌరవాన్ని నిలబెడుతూ వారి ఇంటికే వచ్చి చిక్కటి చిరునవ్వులతో వాలంటీర్ ఇస్తూ అండగా నిలబడుతున్న పరిస్థితి.? గ్రామంలోనే సచివాలయం ఏర్పాటు చేసి ఆత్మగౌరవాన్ని కాపాడుతూ ఇంటి వద్దకే సేవలందిస్తున్న పరిస్థితి కేవలం ఈ 58 నెలల పాలనలోనే జరిగింది. సంక్షేమ పథకాల్లో సింహ భాగం నా అక్కచె÷-లలెమ్మల పేరుమీదే, వారి పేరు మీదే బ్యాంకు అకౌంటు తెరిచి అందులో నేరుగా జమ చేస్తూ వారి చేతికే అందిస్తున్న ప్రభుత్వం కూడా ఇంతకుముందు ఎప్పుడూ జరగని విధంగా జరిగిస్తున్నది కేవలం ఈ 58 నెలల కాలంలోనే.. అని అన్నారు. ఇలా ఈ 58 నెలల కాలంలోనే ఎప్పుడూ జరగని, చూడని విధంగా ఏకంగా రూ.2.70 లక్షల కోట్లు నేరుగా మీ బిడ్డ బటన్ నొక్కడం, నా అక్కచె÷-లలెమ్మల కుటుంబాల ఖాతాల్లోకి నేరుగా వెళ్లిపోవడం..? ఎప్పుడూ జరగని విధంగా అడుగులు పడిన పరిస్థితులు ఇప్పుడే కనిపిస్తున్నాయి. ఇందులో రూ.1.89 లక్షల కోట్లు నా అక్కచె÷-లలెమ్మలకే నేరుగా వారి ఖాతాల్లోకి వెళ్లిపోయిన పరిస్థితి ఉంది. మహిళా సాధికారత పరంగా ఎన్నికల మేనిఫెస్టో రిలీజ్ చేసి, అందులో ఏదైతే హామీలిచ్చామో ఆ హామీలన్నీ ఒక భగవద్గీత, బైబిల్, ఖురాన్ గా భావిస్తూ ఏకంగా 99 శాతం హామీలను అమలు చేసి ఈరోజు ఆ మేనిఫెస్టో తీసుకొని నేరుగా మీ ఇంటికి వచ్చి మన ప్రజా ప్రతినిధులు మీరే చూడండి. చెప్పిన ప్రతి ఒక్కటీ జగనన్న చేసి చూపించాడని, మీరే టిక్కు పెట్టండని ధైర్యంగా మీ ఇంటి గడప తొక్క గలిగిన పరిస్థితి ఒక్క వైఎస్సార్సీపీకి మాత్రమే ఉంది. ? మేనిఫెస్టో అంటే

ఎన్నికలప్పుడు ప్రజల్ని మోసం చేయడం, రంగురంగుల హామీలివ్వడం, వచ్చిన తర్వాత చెత్తబుట్టలో వేయడం అనే సంప్రదాయాన్ని మారుస్తూ ఒక బైబిల్, భగవద్గీత, ఖురాన్ గా భావించిన పరిస్థితి కేవలం మీ బిడ్డ ముఖ్యమంత్రి అయిన తర్వాతే జరిగిందని జగన్ అన్నారు. ఇదే ముగ్గురు ఇదే చంద్రబాబు, ఇదే పవన్ కల్యాణ్, ఇదే దత్తపుత్రుడు, ఇదే బీజేపీతోనే కలిసి 2014లో కూడా ఇప్పుడు చెబుతున్న మోసపూరిత వాగ్దానాలు ఇదే మాదిరిగేనే స్టేజీ మీద కూర్చొని ఎన్నికల మేనిఫెస్టో అంటూ ఈ మాదిరిగా ఇచ్చారు. చంద్రబాబు సంతకం పెట్టి మరీ ప్రతి ఇంటికీ పంపించాడు. ఇందులో ఈయన రాసిన మాటలు, వాగ్దానాలు.. రైతులకు రుణ మాఫీపై మొదటి సంతకం చేస్తానన్నాడు.రూ. 87,612 కోట్ల రుణాలు మాఫీ చేస్తానని ఎగనామం పెట్టాడు. పొదుపు సంఘాల రుణాలు 14205 కోట్లు మాఫీ చేస్తానని, అడ్డగోలుగా మోసం చేశాడు. మహిళా రక్షణకు ఉమెన్ ప్రొటెక్షన్ ఫోర్స్ కథ దేవుడెరుగు.. విజయవాడలో ఏకంగా కాల్ మనీ సెక్స్ రాకెట్ నడిపించారు. ఆడబిడ్డ పుట్టిన వెంటనే మహాలక్ష్మి పథకం కింద రూ.25 వేలు ఖాతాల్లోకి వేస్తానన్నారు. ఒక్కరికంటే ఒక్కరికైనా ఆడపిల్ల పుట్టినప్పుడు మీకుగానీ, మీకు తెలిసిన వారికిగానీ ఒక్కరికైనా రూ.25 వేలు బ్యాంకు అకౌంట్లోకి డిపాజిట్ చేశాడా అని అడుగుతున్నా. ఇంటికో ఉద్యోగం, ఉద్యోగం ఇవ్వకపోతే ప్రతి ఇంటికీ రూ.2 వేల నిరుద్యోగభృతి. 5 సంవత్సరాలకు రూ.1.25 లక్షలు. ఒక్కరికంటే ఒక్కరికైనా ఇచ్చాడా?. ఈ మాదిరిగా పాంప్లేట్లు చూపించాడు. రాష్ట్రాన్ని సింగపూర్ చేస్తానన్నాడు. ప్రతి జిల్లా హెడ్ క్వార్టర్స్ లో ఏకంగా హైటెక్ సిటీలు కడతానన్నాడు. మేనిఫెస్టో అని తెచ్చాడు. పుట్టిన ప్రతి ఆడబిడ్డకు మహాలక్ష్మి పేరుతో రూ.25 వేలు బ్యాంకుల్లో డిపాజిట్ చేస్తామన్నారు.

ండంటి బిడ్డ పథకం ద్వారా పేద గర్భిణులకు రూ.10 వేలు అందిస్తామన్నారు. పేద మహిళలకు స్మార్ట్ ఫోన్లు ఉచితంగా ఇస్తామన్నారు. సంవత్సరానికి ఒక్కో కుటుంబానికి 12 వంట గ్యాస్ సిలిండర్లు, ఒక్కో సిలిండర్ పై రూ.100 సబ్సిడీ. 5 ఏళ్లలో రూ.6,00 ఇస్తామన్నారు. హైస్కూలు విద్యార్థినులకు ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేస్తామన్నారు. మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు కుటీర లక్ష్మి తీసుకొచ్చి ఆర్థిక స్వావలంబన ఇస్తామన్నారు. ఇవన్నీ కేవలం మహిళలకు సంబంధించిన 9 హామీలు... ఇందులో ఏ ఒక్కటైనా చంద్రబాబు అనే వ్యక్తి ఆయన సీఎం అయిన తర్వాత 2014-19లో ఆయన, ఆయనతోపాటు దత్తపుత్రుడు, ఈ బీజేపీ ముగ్గురూ కలిసి ఫొటోలు దిగి, మేనిఫెస్టో రిలీజ్ చేసి, సంతకాలు పెట్టి ఇంటింటికీ పంపిచాడు. ఒక్కటంటే ఒక్కటైనా చేశాడా? అని అడుగుతున్నా.. అని అన్నారు. ఇంతటి దారుణంగా మోసం చేస్తున్న ఈ వ్యక్తులకు మనం మళ్లీ వచ్చే ఎన్నికల్లో మళ్లీ మనల్ని మోసం చేస్తూ, రంగు రంగుల మేనిఫెస్టో అని పేర్లు చెబుతూ, మళ్లీ మోసం చేసేందుకు ప్రతి ఇంటికీ కేజీ బంగారం ఇస్తామని చెబుతూ, ప్రతి ఇంటికీ బెంజ్ కారు కొనిస్తామని చెబితే ఇలాంటి మోసాలను నమ్మడం ధర్మమేనా, న్యాయమేనా? ఆలోచన చేయమని అడుగుతున్నా. మీ బిడ్డ ఒకవైపున మేనిఫెస్టో అనేది చెబితే 2019లో రిలీజ్ చేస్తే ఒక బైబిల్ గా, భగవద్గీత, ఖురాన్ గా భావిస్తూ ఏకంగా 99 శాతం హామీలు అమలు చేసి మీ దగ్గరికి వచ్చి ఆశీస్సులు అడుగుతున్నాడు. మరోవైపున పచ్చి మోసగాళ్లు, పచ్చి దగాకోర్లు, పచ్చి మాయామాంత్రికులు మరోవైపున ఉండి యుద్ధం జరుగుతోంది. ఈ యుద్ధంలో మీ బిడ్డకు మోసం చేయడం చేతకాదు. అబద్ధాలు చెప్పడం చేతకాదు. రాబోయే రోజుల్లో ఇలాంటి అబద్దాలు, మోసాలు ఇంకా ఎక్కువ వింటాం. మీ బిడ్డ ఇచ్చే మేనిఫెస్టోకన్నా ఇంకా రంగురంగుల మేనిఫెస్టో ఇస్తారు. మీ ఇంట్లో మీకు మంచి జరిగిందా లేదా అన్నది మాత్రమే కొలమానంగా తీసుకోండి. మీ బిడ్డ ప్రభుత్వంలో మీ ఇంటికి మంచి జరిగి ఉంటే మాత్రం మీరే మీ బిడ్డకు సైనికుల్లా, స్టార్ క్యాంపెయినర్లుగా ముందుకు రండి అని పిలుపునిస్తున్నా. మోసం చేసిన

వాళ్లకు, అబద్దాలు చెప్పే వాళ్లకు గట్టి గుణపాఠం చెప్పే కార్యక్రమం ఒక్క నా అక్కచె÷-లలెమ్మల కుటుంబాలు మాత్రమే చేయగలుగుతాయి. ఓటు అనే ఒకే ఒక్క దివ్యాస్త్రంతో మాత్రమే చేయగలుగు తామని గట్టిగా చెప్పండని పిలుపునిచ్చారు. కాసేపటి క్రితం రామిరెడ్డి అన్న.. బనగానపల్లెకు ఔకు రిజర్వాయర్ నుంచి సీపీడబ్ల్యూఎస్ స్కీమ్ ద్వారారూ.100 కోట్లు ఖర్చయ్యే నీళ్ల సప్లయ్ గురించి అడిగాడు. ఇది కచ్చితంగా చేసి తీరుతాం. ఈరోజు ప్రారంభోత్సవం చేశాం. వంద పడక సీహెచ్ సీ ఆస్పత్రిని. ఇందులో 23 మంది డాక్టర్లు మనకు అందుబాటులోకి వచ్చారు. పారామెడికల్ స్టాఫ్ తో కూడా కలుపుకొంటే 100 మందికిపైగా హాస్పటల్ లో ఉండి అండగా ఉండే కార్యక్రమానికి ప్రారంభోత్సవం జరిగింది.

÷శివుడి చల్లని దీవెనలుండాలని, మీ అందరికీ ఇంకా మంచి చేసే అవకాశం దేవుడి దయ వల్ల రావాలని మనసారా ఆకాంక్షిస్తూ ఇక బటన్ నొక్కే కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నానని అన్నారు. మన రామిరెడ్డి అన్న.. మీ అందరికీ పరిచయస్తుడే. నిరుడుకన్నా ఇంకా గొప్ప మెజార్టీతో ఆశీర్వదించమని కోరుతున్నా అని అన్నారు. వాళ్లిచ్చే డబ్బులు రెండువేలిచ్చినా, మూడు వేలిచ్చినా వద్దనద్దండి. ఆనందంగా తీసుకోండి. కానీ ఓటు వేసేటప్పుడు, బటన్ నొక్కేటప్పుడు మాత్రం కచ్చితంగా గుర్తుపెట్టుకోండి. రామిరెడ్డి అన్నకు ఓటు వేస్తేనే జగన్ ముఖ్యమంత్రి అవుతాడన్నది మాత్రం గుర్తుపెట్టుకోండని పిలుపునిచ్చారు.

# సీఎం జగన్ మహిళల పక్షపాతి








- వైసీపీ నేతలు వెల్లడి
- వైఎస్ఆర్ చేయూత, ఆసరా మెగా చెక్కులు పంపిణీ

పెద్దకడబూరు, మార్చి 14 (శ్రీచక్ర) :

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మహిళల పక్షపాతి అని వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, సచివాలయ జేఏసీ కన్వీనర్ రవిచంద్రారెడ్డి స్పష్టం చేశారు. గురువారం పెద్దకడబూరులోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపీడీఓ జనార్ధన్ ఆధ్వర్యంలో ఐకేపీ ఏరియా కో ఆర్డినేటర్ జనార్ధన్ అధ్యక్షతన వైఎస్ఆర్ చేయూత, ఆసరా పథకాల మెగా చెక్కుల పంపిణీ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2019 ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం వైఎస్ఆర్ చేయూత పథకం ద్వారా 45 ఏళ్లు పైబడిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మహిళలకు ఏడాదికి రూ. 18,750 చొప్పున 3399 మంది మహిళల బ్యాంకు ఖాతాలకు నాల్గో విడత రూ. 6 కోట్ల 37 లక్షల 66 వేలు సీఎం జగన్ బటన్ నొక్కి నేరుగా జమ చేశారని గుర్తు చేశారు. వైసీపీ పాలనలో నాలుగు విడతలలో వైఎస్ఆర్ చేయూత కింద మొత్తం 44 కోట్ల 65 లక్షల 9 వేలు మహిళలకు ఎటువంటి దళారి వ్యవస్థ లేకుండా అవినీతికి ఆస్కారం లేకుండా అందజేశామని తెలిపారు. అలాగే వైఎస్ఆర్ ఆసరా పేరుతో డ్వాక్రా మహిళల రుణమాఫీ నాలుగు విడతలలో మండలంలోని 686 పొదుపు సంఘాలోని మొత్తం 6850 మహిళా సభ్యులకు మొత్తం (నాలుగు విడతలలో) రూ. 10 కోట్ల 73 లక్షల 52 వేలను సీఎం జగన్ పొదుపు గ్రూపుల బ్యాంకు ఖాతాలకు జమ చేశారన్నారు. ఇంత మొత్తంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా రాజకీయాలకు అతీతంగా, నిష్పక్షపాతంగా మహిళామణులకు ఆర్థిక సహాయం చేసిన ఏకైక సీఎం జగన్మోహన్ రెడ్డి అని గుర్తు చేశారు. సంక్షేమ పథకాలు భవిష్యత్తులో పేదలకు అందాలంటే మళ్లీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా చేసుకోవాలని హితవు పలికారు. జగన్ వలన మేలు జరిగి ఉంటే వైసీపీ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఆశీర్వాదించాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎంపీపీ శ్రీవిద్య, జెడ్పీటీసీ రాజేశ్వరితో కలిసి పొదుపు మహిళలు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పొదుపు మహిళలకు వైఎస్ఆర్ చేయూత, ఆసరా పథకాల మెగా చెక్కులను పొదుపు సంఘాల మహిళలకు అందజేశారు. అలాగే మంచి సేవలందించిన వాలెంటీర్లను శాలువాలు కప్పి ప్రశంసా పత్రాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ మహేష్, ఏపీఎం సూర్య ప్రకాష్, గ్రామ సర్పంచులు రామాంజనేయులు, చంద్రశేఖర్, మాజీ ఎంపీపీ రఘురామ్, వైసీపీ నాయకులు గజేంద్రరెడ్డి, శివరామిరెడ్డి, నరవ రాజశేఖర్ రెడ్డి, జాము మూకయ్య, అర్లప్ప, ముక్కరన్న అధిక సంఖ్యలో పొదుపు మహిళలు పాల్గొన్నారు.



## జగన్నాథ గట్టు పై ఏర్పాటు చేయనున్న జాతీయ న్యాయ విశ్వ విద్యాలయానికి సంబంధించిన పైలాన్ ను ఆవిష్కరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి










కర్నూలు, మార్చి 14(శ్రీచక్ర):

కర్నూలు జిల్లా కల్లూరు మండలం లక్ష్మీపురంలో జగన్నాథ గట్టు పై 150 ఎకరాల్లో రూ.1,011 కోట్లతో నిర్మించనున్న జాతీయ న్యాయ విశ్వ విద్యాలయానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వై.ఎస జగన్ మోహన్ రెడ్డి గురువారం పైలాన్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్, మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ మాంధాత సీతారామమూర్తి, లోకాయుక్త చీఫ్ జస్టిస్ పి. లక్ష్మణరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ న్యాయ శాఖ కార్యదర్శి జి.సత్య ప్రభాకర్, జిల్లా కలెక్టర్ డా.జి.సృజన, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్, పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి,కోడుమూరు ఎమ్మెల్యే సుధాకర్, కర్నూలు నగర మేయర్ బివై.రామయ్య, జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, కెడిసిసి బ్యాంక్ చైర్మన్ విజయ మనోహర్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుభాష్ చంద్రబోస్, మాజీ ఎంపీ బుట్టా రేణుక తదితరులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ డా జి.సృజన మాట్లాడుతూ రాయలసీమ ఆకాంక్షకు ప్రతీకైన జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్యమంత్రి వర్యులుకి కర్నూలు జిల్లా ప్రజలందరి తరపున స్వాగతం తెలియజేసుకుంటున్నానన్నారు. అదే విధంగా ఈ కార్యక్రమాన్ని ఆశీర్వదించడానికి విచ్చేసిన మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ మాంధాత సీతారామమూర్తి, లోకాయుక్త చీఫ్ జస్టిస్ పి. లక్ష్మణ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను అన్నారు. సుమారు 150 ఎకరాల్లో స్థాపితం అవ్వబోతున్న న్యాయ విశ్వవిద్యాలయం రాయలసీమ ప్రాంత అభివృద్ధిలో ఒక మచ్చు తునకగా ఉండబోతుందని తెలియజేయటానికి సంతోషిస్తున్నానని కలెక్టర్ తెలిపారు. పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో గౌరవ ఆర్థిక శాఖ మంత్రి గారి సూచనలతో న్యాయ విశ్వవిద్యాలయం పనులు నిర్విఘ్నంగా జరుగుతాయని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నానని కలెక్టర్ పేర్కొన్నారు. తొలుత జగన్నాథ గట్టుపై ఏర్పాటు చేయనున్న జాతీయ న్యాయ విశ్వ విద్యాలయానికి ముఖ్యమంత్రి వర్యులు పైలాన్ ను ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ డా జి.సృజన రాష్ట్ర ముఖ్యమంత్రికి జగన్నాథ గట్టు పై ఏర్పాటు చేయనున్న జాతీయ న్యాయ విశ్వ విద్యాలయ ఏర్పాట్ల గురించి వివరించారు.తదనంతరం ప్రజారోగ్య మరియు పురపాలక సాంకేతిక శాఖ ఆధ్వర్యంలో అమృత్ 2.0 పథకం - కర్నూల్ నగరపాలక సంస్థ యందు రూ.131.84 కోట్ల రూపాయలతో నిర్మించనున్న 35.6 (మిలియన్ లీటర్స్ ఫర్ డే) మురుగు నీటి శుద్ధి కేంద్రాల నిర్మాణాల శంకుస్థాపనకు సంబంధించిన పైలాన్ ను ఆవిష్కరించారు. 35.6 (మిలియన్ లీటర్స్ ఫర్ డే) మురుగు నీటి శుద్ధి కేంద్రాల నిర్మాణాలలో రాంబోట్ల దేవాలయం వద్ద 35 (మిలియన్ లీటర్స్ ఫర్ డే) మురుగు నీటి శుద్ధి కేంద్ర నిర్మాణం, మామిదాలపాడు వద్ద 0.2 (మిలియన్ లీటర్స్ ఫర్ డే) మురుగు నీటి శుద్ధి కేంద్రాల నిర్మాణం, మునగాలపాడు వద్ద 0.4 (మిలియన్ లీటర్స్ ఫర్ డే) మురుగు నీటి శుద్ధి కేంద్రాల నిర్మాణాలు ఉన్నాయి. అదే విధంగా ప్రజారోగ్య మరియు పురపాలక సాంకేతిక శాఖ ఆధ్వర్యంలో అమృత్ 2.0 పథకం - కర్నూల్ నగరపాలక సంస్థ యందు రూ. 115 కోట్ల రూపాయలతో సమగ్ర నీటి సరఫరా అభివృద్ధికి సంబందించిన పైలాన్ ను ఆవిష్కరించారు. ఈ పథకం ద్వారా జగన్నాథ గట్టు వద్ద ట్రీట్మెంట్ ప్లాంట్, సర్వీస్ రిజర్వాయర్, గ్రావిటీ మెయిన్స్ ( ఫీడర్ మెయిన్స్) లాంటి వాటిని అభివృద్ధి, నేషనల్ హైవే కి దగ్గర్లో ఉన్న హెచ్ఎన్ఎస్ఎస్ కెనాల్ వద్ద ఆఫ్టేక్ స్ట్రక్చర్ నిర్మాణం, అనువైన పంపుసెట్లు మరియు ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు అదే విధంగా జగన్నాథ ఘాటు వద్ద 50 (మిలియన్ లీటర్స్ ఫర్ డే) నీటి శుద్ధి ప్లాంట్ నిర్మాణం ఏర్పాటు, ప్రతిపాదించిన నీటి శుద్ధి ప్లాంట్ వద్ద 1400 కిలో లీటర్ల సామర్థ్యం గల క్లియర్ వాటర్ సంప్ నిర్మాణం చేయనున్నారు. కార్యక్రమంలో న్యాయనిపుణులు, న్యాయవాదులు, కార్పొరేటర్లు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులతో ఫీజులు వసూలు చేయిస్తున్న ఎంఈఓపై చర్యలు తీసుకోండి



పెద్దకడబూరు, మార్చి 14 (శ్రీచక్ర) :

పెద్దకడబూరులోని ప్రైవేటు పాఠశాలలో ఉచిత విద్యను అభ్యసిస్తున్న పేద విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేయిస్తున్న ఎంఈఓ సువర్ణ సునియంపై చర్యలు తీసుకోవాలని గురువారం పెద్దకడబూరు మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షులు అరుణ్ అధ్యక్షత ధర్నా నిర్వహించారు. ఏఐఎస్ఎఫ్ మంత్రాలయం తాలూకా అధ్యక్షుడు ఎస్.ఈరేష్, మండల కార్యదర్శి షెక్షవలి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య హక్కు చట్టం 2009 సెక్షన్ 12 (1)ద్వారా అప్లే చేసుకున్న ప్రతి పేద బడుగగు బలహీన వర్గాల విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలల్లో ఉచితంగా విద్యను అందించాలని జీవో జారీ ఉన్నా పెద్దకడబూరు ఎంఈఓ జీవోలకు విరుద్ధంగా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలతో రెయిన్ బో, బాల వికాస్, శ్రీ వేంకట సాయి యుపి పాఠశాలల యాజమాన్యాలు ద్వారా విద్యహక్కు చట్టాన్ని నీరుగారుస్తూ ఉచిత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులతో ఫీజులు కట్టాలని ముక్కు పిండి వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు రాజు, ఆంజనయ్య, దుబ్బన్న , రంగన్న, చిన్న మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేద విద్యార్థి చదువుకోవాలని విద్యాహక్కు చట్టం ద్వారా విద్యార్థులకు ఉచిత విద్యను అందిస్తుంటే పాఠశాల యాజమాన్యం ఫీజులు కట్టాలని ఫోన్ ద్వార ఒత్తిడి చేస్తున్నారన్నారని ఆరోపించారు. ఈ విషయంపై ఎంఈఓను వివరణ కోరితే సరైన సమాధానం చెప్పకుండా ఎలాంటి జీవో కాఫీలు చూపించకుండా ఫీజు కట్టాల్సిందేనని కరాఖండిగా చెప్తున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు ఎంఈఓపైన, పాఠశాల యాజమాన్యాలపైన విచార చేపట్టి చర్యలు తీసుకోవాలని, అలాగే ఫీజులు కట్టించుకున్న ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం నుండి తిరిగి విద్యార్థి తల్లిదండ్రులకు ఫీజులు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున డిఈఓ ఆఫీస్ ముట్టడిస్తామని హెచ్చరించారు. అనంతరం జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు హజరత్ బాషా, రియన్, ఉసేన్ బాషా, సమీర్, రాము, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరి నశించాలని రాస్తారోకో




పెద్దకడబూరు, మార్చి 14 (శ్రీచక్ర) :

రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరి నశించాలంటూ వామపక్షాల రైతు సంఘం ఆధ్వర్యంలో గురువారం పెద్దకడబూరులోని ఆదోని ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్, సిపిఎం మండల కార్యదర్శి తిక్కన్న, రైతు సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు పరమేష్, సిపిఐ మండల కార్యదర్శి వీరేష్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 2021 డిసెంబర్ నెలలో రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు పరచాలని కోరుతూ ఢిల్లీ బయలుదేరిన రైతన్నలను హర్యానా రాష్ట్రం సరిహద్దుల్లోనే అడ్డగించడం దారుణమన్నారు. అలాగే మేకులు నాటడం, ముళ్ళకంపలు ఏర్పరచడం, డ్రోన్ ల ద్వారా విషవాయువులు చిమ్మించిందని విమర్శించారు. దీని వల్ల అనేక మంది రైతులకు కంటి చూపు కోల్పోవడం, వినికిడి కోల్పోవడం చాలా దారుణమని ఆరోపించారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం స్పందించి స్వామినాథన్ కమిటీ సిఫారసుల ప్రకారం అన్ని రకాల పంటలకు మద్దతు ధరలకు చట్టం చేయాలని, ఉపాధి హామీకి కేంద్రం బడ్జెట్ లో రెండు లక్షల కోట్లు కేటాయించి, 200 రోజుల పని దినాలు పెంచాలని, పోలవరం ప్రాజెక్టు నిధులు కేటాయించి నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బికెఎంయు నాయకులు చంద్ర, నాయకులు తిక్కన్న, నాగరాజు, వీరేష్, కుంటెన్న, శ్రీరాములు, ఏఐవైఎఫ్ నాయకులు దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## దేశాన్ని అన్న రంగాల్లో అభివృద్ధి

హైదరాబాద్,మార్చి14(శ్రీచక్ర) :

దేశాన్ని అన్ని రంగాల్లో మోదీ ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని, ప్రపంచ దేశాలన్నీ మోదీకి రెడ్ కార్పెట్ వేసి స్వాగతం పలుకుతున్నాయని బీజేపీ మల్కాజిగిరి అభ్యర్థి, మాజీ మంత్రి ఈటల రాజేందర్ పేర్కొన్నారు. దేశానికి మోడీ పాలనే శరణ్యమని అన్నారు. ప్రపంచ దేశాలు కూడా మోడీ నాయకత్వంపై నమ్మకంతో ఉన్నాయని అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మన్సూరాబాద్- బండ్లగూడ రోడ్డులోని మహవీర్ హరిణ వనస్థలి పార్కులో మార్నింగ్ వాకర్స్‌తో సమావేశం నిర్వహించారు. త్వరలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో తనకు మద్దతుగా నిలవాలని వాకర్స్‌ను కోరారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ.. మరోసారి మోదీ ప్రభుత్వమే రావాలని దేశమంతా కోరుకుంటుందని, రాష్ట్రంలోనూ మెజారిటీ సీట్లు బీజేపీయే గెలుచుకోబోతుందన్నారు. కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు సామ రంగారెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర కోశాధికారి సురేందర్‌నాథ్‌యాదవ్, వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు. ఎల్‌బీనగర్ నియోజకవర్గ బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఆ పార్టీ రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షుడు సామ రంగారెడ్డి ఆధ్వర్యంలో ఎల్‌బీనగర్‌లోని పార్టీ కార్యాలయంలో గురువారం జరిగింది. ఈ సందర్భంగా హాజరైన ఈటల రాజేందర్ మాట్లాడుతూ డిజిటల్ విప్లవాన్ని ప్రతి సామాన్యుడికి అందుబాటులోకి తీసుకువచ్చిన ఘనత మోదీదేనన్నారు. మూడో సారి ఎన్‌డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేలా ప్రజలు తమ ఓటు హక్కుతో ఆశీర్వదించాలన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఘన స్వాగతం


















**కర్నూలు, మార్చి, 14(శ్రీచక్ర):**

కర్నూలు జిల్లా జగన్నాథగట్టు పై నిర్మిస్తున్న జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనేందుకు గాను ఓర్వకల్లు ఎయిర్ పోర్టు నుంచి జగన్నాథగట్టు పై ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ కు ఉ.9:57 గం.లకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేరుకున్నారు. జగన్నాథగట్టు హెలిప్యాడ్ కు చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డికి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి/జిల్లా ఇంఛార్జి మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, రాష్ట్ర మానవ హక్కుల కమీషన్ సభ్యులు జి.శ్రీనివాసరావు, జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్, కర్నూలు శాసనసభ్యులు హాఫీజ్ ఖాన్, కోడుమూరు శాసనసభ్యులు డాక్టర్ సుధాకర్, ఎమ్మిగనూరు శాసనసభ్యులు ఎర్రకోట చెన్నకేశవ రెడ్డి, పత్తికొండ శాసనసభ్యులు కంగాటి శ్రీదేవి, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, కుడా ఛైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, నగర మేయర్ బివై.రామయ్య, వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ బెల్లం మహేశ్వర రెడ్డి, కెడిసిసి బ్యాంకు ఛైర్మన్ విజయ మనోహరి, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ సుభాష్ చంద్రబోస్, మార్కెట్ యార్డు ఛైర్మన్ ప్రభాకర్ రెడ్డి, డిసిఎంఎస్ ఛైర్మన్ శిరోమణి మద్దయ్య, గోశాల ఛైర్మన్ ఆదిమోహన్ రెడ్డి, ఎమ్మిగనూరు నియోజకవర్గ సమన్వయకర్త బుట్టా రేణుక, కోడుమూరు నియోజకవర్గ సమన్వయకర్త డా.ఆదిమూలపు సతీష్, ఆలూరు నియోజకవర్గ సమన్వయకర్త బి.విరుపాక్షి, బిసీ కార్పొరేషన్ డైరెక్టర్ సాయినాథ్, మాజీ శాసనసభ్యులు ఎస్వీ మోహన్ రెడ్డి, కార్పొరేటర్ సత్యనారాయణనమ్మ, వైఎస్సార్ లీగల్ సెల్ అధ్యక్షుడు మనోహర్ రెడ్డి స్వాగతం పలికారు. అనంతరం జాతీయ న్యాయ విశ్వవిద్యాలయ శంకుస్థాపన కార్యక్రమానికి రోడ్డు మార్గాన బయలుదేరి వెళ్లారు. జాతీయ న్యాయ విశ్వవిద్యాలయ శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించుకొని నంద్యాల జిల్లా, బనగానపల్లెలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ ఈబిసి నేస్తం మూడవ విడత నిధుల విడుదల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనేందుకు గాను ఉ.10:42 గం.లకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి బయలుదేరి వెళ్లారు. తిరుగు ప్రయాణంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డికి వీడ్కోలు పలికిన రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి/జిల్లా ఇంఛార్జి మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, జిల్లా కలెక్టర్ డా.జి.సృజన, శాసనసభ్యులు హాఫీజ్ ఖాన్, కోడుమూరు శాసనసభ్యులు డాక్టర్ సుధాకర్, ఎమ్మిగనూరు శాసనసభ్యులు ఎర్రకోట చెన్నకేశవ రెడ్డి, పత్తికొండ శాసనసభ్యులు కంగాటి శ్రీదేవి, కుడా ఛైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, నగర మేయర్ బివై.రామయ్య, వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ బెల్లం మహేశ్వర రెడ్డి, కెడిసిసి బ్యాంకు ఛైర్మన్ విజయ మనోహరి, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ సుభాష్ చంద్రబోస్, మార్కెట్ యార్డు ఛైర్మన్ ప్రభాకర్ రెడ్డి, డిసిఎంఎస్ ఛైర్మన్ శిరోమణి మద్దయ్య, ఎమ్మిగనూరు నియోజకవర్గ సమన్వయకర్త బుట్టా రేణుక, కోడుమూరు నియోజకవర్గ సమన్వయకర్త డా.ఆదిమూలపు సతీష్, ఆలూరు నియోజకవర్గ సమన్వయకర్త బి.విరుపాక్షి, బిసీ కార్పొరేషన్ డైరెక్టర్ సాయినాథ్, మాజీ శాసనసభ్యులు ఎస్వీ మోహన్ రెడ్డి, కార్పొరేటర్ సత్యనారాయణనమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ఓడించండి

- **సర్పంచులకు, ఎంపీటీసీలకు,కౌన్సిలర్స్‌కు, కార్పొరేటర్స్‌కు - రాజేంద్రప్రసాద్ పిలుపు**

**కర్నూలు, మార్చి 14(శ్రీచక్ర):**

ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాప్ రెడ్డి అధ్వర్యంలో సర్పంచ్ల సంఘం, పంచాయతీరాజ్ ఛాంబర్ జిల్లా, రాష్ట్ర నాయకులతో కలిసి గురువారం కర్నూలు కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వై.వి.బి. రాజేంద్ర ప్రసాద్ పాల్గొని ప్రసంగించారు. అనంతరము జిల్లా కలెక్టర్ ను కలిసి సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యలపై 16 డిమాండ్లతో కూడిన వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ 2 నెలల్లో జరగబోయే రాష్ట్ర అసెంబ్లీ- పార్లమెంట్ ఎన్నికల్లో స్థానిక సంస్థల పట్ల రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని, వైయస్సార్సీపి పార్టీని ఓడించడానికి తీవ్రంగా కృషి చేయాలని - రాష్ట్రంలోని అన్ని పార్టీలకు వైయస్సార్సీపి, బిజెపి, టిడిపి, జనసేన,సిపిఎం, సిపిఐలకు చెందిన సర్పంచులకు, ఎంపీటీసీలకు, ఎంపీపీలకు, జడ్పిటిసిలకు, కౌన్సిలర్ కు, కార్పొరేటర్స్ కు రాజేంద్రప్రసాద్ పిలుపునిచ్చినారు. అలాగే ఇది చాలా తీవ్రమైన నిర్ణయం అని మాకు తెలుసు కానీ మాకు మరో దారి లేక ఈ తీవ్ర నిర్ణయాన్ని తీసుకున్నాము. రాష్ట్ర ప్రభుత్వం, జగన్మోహన్ రెడ్డి మా నిధులు, అధికారాలను, విధులను దొంగిలించి వేసినారు. అవి తిరిగి ఇవ్వమని రాజకీయాలకు అతీతంగా, రాష్ట్రవ్యాప్తంగా మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అన్ని పార్టీల వైయస్సార్సీపి, టిడిపి, బిజెపి, జనసేన, సిపిఐ, సిపిఎం చివరకు అధికార పార్టీ వైఎస్ఆర్సిపితో సహా మొదలగు పార్టీలకు చెందిన సర్పంచులు,ఎంపీటీసీలు,ఎంపీపీలు, జడ్పిటిసిలు, కౌన్సిలర్స్,కార్పొరేటర్స్ గత మూడు సంవత్సరాలుగా అనేక ఉద్యమాలు, ఆందోళనలు, పోరాటాలు చేసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదు అని రాజేంద్రప్రసాద్ విమర్శించినారు. 12,918 గ్రామాలలోని 3 కోట్ల 50 లక్షల మంది గ్రామీణ ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని. మేము స్థానిక ప్రజాప్రతినిధులం ఉత్సవ విగ్రహాలుగా మిగిలిపోయి, అసమర్థులుగా, చేతకాన్ని వాళ్ళలా మా గ్రామాల ప్రజల చేత తీవ్ర నిందలు పడ్డాము. కానీ తప్పు మాది కాదు - జగన్ దని ఆయన అన్నారు. అందుకే మళ్లీ జగన్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పల్లెలు శిధిలమైపోయి, గ్రామీణ ప్రజలు నాశనమైపోతారని, స్థానిక ప్రజా ప్రతినిధులు అన్యాయమైపోతారని, అందుకే జగన్మోహన్ రెడ్డికి తగిన బుద్ధి చెప్పడానికి, గ్రామీణ ప్రజలకు తగిన న్యాయం చేయడానికి, మనల్ని మనం కాపాడుకోవడానికి ఈ కఠిన నిర్ణయం ఈరోజున తీసుకోవడం జరిగిందని" రాజేంద్రప్రసాద్ చెప్పారు. రెండు నెలల్లో జరగబోయే ఏపీ అసెంబ్లీ- పార్లమెంట్ ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని, అధికార వైయస్సార్సీపి ప్రభుత్వాన్ని ఓడించడానికి లిరాష్ట్రంలోని అన్ని పార్టీలకు చెందిన ముఖ్యంగా అధికార పార్టీ అయిన వైయస్సార్సీపి పార్టీకి చెందిన సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, కౌన్సిలర్స్,కార్పొరేటర్స్ తీవ్రంగా కృషి చేయాలని, మన గ్రామాల, పట్టణ ప్రజలకు జగన్ చేస్తున్న అన్యాయాన్ని సాక్షాదారాలతో సహా వివరించి చెప్పి జగన్ కి వ్యతిరేకంగా మన ప్రజలతో ఓటు వేయించి ఓడించాలని జగన్ ఓడితేనే - మన మనుగడ అనే నినాదంతో అన్ని పార్టీల సర్పంచులు, ఎంపీటీసీలు,ఎంపీపీలు, జడ్పీటీసీలు, కౌన్సిలర్స్, కార్పొరేటర్స్ ఈ రెండు నెలలు చిత్తశుద్ధితో పట్టుదలగా తమ తమ గ్రామాలలో, పట్టణాలలో పనిచేయాలని" రాజేంద్ర ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాపరెడ్డి, ఉపాధ్యక్షులు కొత్తపు ముని రెడ్డి, చిత్తూరు జిల్లా పంచాయతీరాజ్ చాంబర్ అద్యక్షుడు చుక్కా ధనుంజయ యాదవ్,సర్పంచుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు లెనిన్, కార్యదర్శి భూమా వెంకట వేణుగోపాల్ రెడ్డి, సహాయ కార్యదర్శి రామచంద్రుడు, జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



# రమణీయంగా శ్రీ గంగాభవానిదేవి రథోత్సవం





**పెద్దకడబూరు, మార్చి 14 (శ్రీచక్ర) :**

పెద్దకడబూరు మండల పరిధిలోని బాపురం గ్రామంలో వెలిసిన శ్రీశ్రీశ్రీ గంగాభవాని దేవి రథోత్సవం శ్రీశ్రీశ్రీ సద్గురు ఉచ్చబుడ్డప్ప తాత, శ్రీశ్రీశ్రీ మల్లప్పతాత కృపా ఆశీర్వాదములతో పీఠాధిపతులు శ్రీ బసలింగమ్మ అవ్వ ఆధ్వర్యంలో స్వస్తి శ్రీ శుభ కృత్ నామ సంవత్సరం పాల్గుణ మాసం పంచమి రోజున గురువారం శ్రీ గంగాదేవి రథోత్సవం అశేష భక్తవాహిణి నడమ వైభవంగా కన్నుల పండుగగా జరిగింది. శ్రీ గంగాభవానిదేవికి ఉదయం 8 గంటల నుంచి 9 గంటల వరకు శ్రీ మహా గణపతి పూజ, శ్రీ గంగపూజ, మధ్యాహ్నం 12 గంటలకు శ్రీ గణరాధన పూజా కార్యక్రమం నిర్వహించారు. మధ్యాహ్నం 2 గంటలకు శ్రీ కుంభతీర్థం, సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు శ్రీ బసలింగమ్మ అమృత ఆశీర్వాదంతో రథోత్సవం, నందికోళ సేవ అట్టహాసంగా జరిగింది. అమ్మవారి రథానికి కర్ణాటకలోనికి అమినిగడ్డ, పోతనహాళ్లు తదితరులు ప్రాంతాల నుండి గజమాలలను ఊరేగింపుగా తెచ్చి పుష్పాలంకరణ చేశారు. ఉప్పరి ఈరన్న ఇంటి నుండి పూర్ణకుంభం గ్రామ పురవీధుల గుండా ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. గంగాదేవి ఆలయం నుండి పీఠాధిపతులు ఊరేగింపుగా వెళ్లి సుందరంగా అలంకరించిన రథం వద్దకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రథోత్సవం అశేష భక్తవాహిణి రమణీయంగా సాగింది. శ్రీ గంగాదేవి రథోత్సవాన్ని పురస్కరించుకొని ఎంపీపీ శ్రీవిద్య, వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, బీసీ సాధికార రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లికార్జున, వైస్ ఎంపీపీ ముత్తమ్మ, ఎంపీటీసీ బడెమ్మ, గ్రామ సర్పంచ్ బసమ్మ, మాజీ ఎంపీటీసీ యల్లప్ప, టీడీపీ నేతలు మీ సేవ ఆంజనేయులు శ్రీ గంగాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు హనుమంతరెడ్డి, చిన్న వీరేష్, పెద్ద వీరేష్, లక్ష్మన్న, బోయ కడబూరి, ఉసేని, మహదేవ, మదిరె రాముడు, టీడీపీ గ్రామ అధ్యక్షులు వీరేష్ గౌడ్, నాయకులు శివ, నరశింహులు, చంద్ర, సీపీఎం నాయకులు హనుమంతు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## పెద్దకడబూరు గ్రామ ప్రజల దాహార్తిని తీర్చేందుకు రూ. కోటి 10 లక్షలు మంజూరు



**పెద్దకడబూరు, మార్చి 14 (శ్రీచక్ర) :**

పెద్దకడబూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో జలజీవన్ మిషన్ కింద 60 వేల లీటర్ల సామర్థ్యం గల ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకు నిర్మాణానికి గురువారం వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డి, ఎంపీపీ శ్రీవిద్య, జెడ్పీటీసీ రాజేశ్వరి, వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, సచివాలయ జేఏసీ కన్వీనర్ రవిచంద్రారెడ్డి, గ్రామ సర్పంచ్ రామాంజనేయులు ప్రధానోపాధ్యాయులు ఉమారాజేశ్వరమ్మతో కలిసి గురువారం భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దకడబూరు గ్రామ ప్రజల దాహార్తిని తీర్చడానికి జలజీవన్ మిషన్ కింద రూ. కోటి 10 లక్షలు మంజూరు అయ్యాయని, ఇక్కడ ఓహెచ్ఎస్ఆర్ ద్వారా జెడ్పీ, బీసీ విద్యార్థులు, ఎస్సీ కాలనీవాసుల దాహార్తిని తీర్చేందుకు ఉపయోగ పడుతుందని తెలిపారు. బీసీ కాలనీవాసుల కోసం లక్షా 20 వేల లీటర్ల సామర్థ్యం గల ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకు నిర్మాణానికి స్థల పరిశీలన చేస్తున్నామని, త్వరలో దానికి కూడా భూమిపూజ చేస్తామని వెల్లడించారు. అలాగే ఆయా కాలనీలకు పైపులైన్లను పునరుద్ధరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు గజేంద్రరెడ్డి, చంద్రశేఖర్, ముక్కరన్న, అర్లప్ప, బారుసబ్బు అనిల్ ప్రసాద్, ఏసన్న, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళల అభ్యున్నతి కోసం కృషి చేస్తా

- టి.జి భరత్‌కు మద్దతిచ్చి టిడిపిలో చేరిన మహిళలు



**కర్నూలు, మార్చి 14(శ్రీచక్ర):**

కర్నూల్లోని మహిళల అభ్యున్నతి కోసం తాను కృషి చేస్తానని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్ హామీ ఇచ్చారు. నగరంలోని 5వ వార్డు చిత్తారివీధికి చెందిన మహిళలు, టిడిపి నాయకురాలు లలితమ్మ ఆధ్వర్యంలో గురువారం మౌర్య ఇన్‌లోని టి.జి భరత్ కార్యాలయంలో ఆయనకు మద్దతిచ్చి పార్టీలో చేరారు. భరత్ వీరికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ టి.జి భరత్ గెలుపుతో కర్నూలు ప్రజలకు మేలు జరుగుతుందన్న నమ్మకం తమకుందన్నారు. అందుకే తామంతా టి.జి భరత్ వెంట నడిచేందుకు వచ్చామని తెలిపారు. అనంతరం టి.జి భరత్ మాట్లాడుతూ కర్నూల్లో ఉన్న మహిళలకు భద్రత, ఆర్థిక భరోసా కల్పించడం తన బాధ్యతగా తీసుకుంటానని చెప్పారు. ప్రతి మహిళ ఆదాయం పెంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తానన్నారు. మహిళలకు స్వయం ఉపాధి కల్పిస్తానని భరోసా ఇచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తానని తెలిపారు. కొత్త పరిశ్రమలు తీసుకొచ్చి చదువుకున్న వారికి ఉద్యోగాలతో పాటు చదువులేని వారికి సైతం ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తానని భరత్ అన్నారు. అర్హులకు ఇల్లు, ఇళ్ల పట్టాలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాళ్లు రాజ్యలక్ష్మి, విజయలక్ష్మి, తదితరులు ఉన్నారు.

## ఎండల పట్ల జర్నలిస్టులు జాగ్రత్తలు తీసుకోవాలి

- ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ వైద్యులు శంకర్ శర్మ



**కర్నూలు స్పోర్ట్స్, మార్చి 14 (శ్రీచక్ర) :**

ఎండల పట్ల జర్నలిస్టులు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ వైద్యులు శంకర్ శర్మ అన్నారు. గురువారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని సమాచార కార్యాలయంలో ఫోటో వీడియో జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మీసాల రామస్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని జర్నలిస్టులకు టోపీలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం క్రమంగా వేడెక్కుతుందని ఎండల ప్రభావం తీవ్రంగా ఉండబోతుందని జర్నలిస్టులు అందరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఉష్ణ తీవ్రత ఈ ఏడాది ఏప్రిల్ నెలలో 40 డిగ్రీలకు చేరువయ్యే అవకాశం ఉందని ద్రోని, ఉపరితల ఆవర్తనం ప్రభావంతో పాటు పొగ మంచు కురవడం కారణమన్నారు. రాయలసీమలో ఉష్ణోగ్రతలు సాధారణంగా అంటే 3-5 డిగ్రీలు అధికంగా రికార్డు అయ్యాయని, ఉష్ణ తీవ్రత ఎక్కువగా ఉంటుందన్నారు. జర్నలిస్టులు ఎండల పట్ల జాగ్రత్తలు తీసుకుంటూ మధ్యాహ్నం సమయంలో తలకు టోపీ పెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మీసాల రామస్వామి, భూగ్రానుద్దీన్, వెంకటేష్, రమేష్ చెన్నయ్య సురేష్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా 100 పడకల వైద్యశాల ప్రారంభం

**యర్రగొండపాలెం, మార్చి14 (శ్రీచక్ర) :**



ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెంలోని 100 పడకల వైద్యశాలను గురువారం అటహాసంగా ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రారంభించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ వైద్యశాలను ప్రారంభించి వైద్యశాలలోని అన్ని రూములను పరిశీలించి వైద్యులతో మాట్లాడారు. జిల్లా వైద్యశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కర్నూలు అభివృద్ధి గురించి పోరాడే వారిని ఆశీర్వదించండి : కె.పి.ఎస్. వ్యవస్థాపకులు ఎం. శ్రీహర్ష



**కర్నూలు స్పోర్ట్స్, మార్చి 14 (శ్రీచక్ర) :**

కర్నూలు అభివృద్ధి గురించి పోరాడే వారిని వచ్చే ఎన్నికల్లో ఆశీర్వదించాలని కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపకులు ఎం. శ్రీహర్ష కోరారు. గురువారం స్థానిక జమ్మిచెట్టు వద్ద ఉన్న లలితా పీఠంలో ఆయన ప్రత్యేక పూజలు చేసి ఇంటింటా కె.పి.ఎస్. కార్యక్రమంను ప్రారంభించారు. ఈ సందర్భంగా జమ్మిచెట్టు నుండి ఆంజనేయస్వామి దేవాలయం వరకు దుకాణాలు, ఇంటింటికి వెళ్లి కర్నూలు కోసం తాము చేస్తున్న పోరాటంలో భాగస్వామ్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో కె.పి.ఎస్. సభ్యులు పాల్గొన్నారు.



## బంగారుపేట ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన టి.జి భరత్

- విజేతలకు టిజివి సంస్థల తరుపున నగదు బహుమతులు



**కర్నూలు, మార్చి 14(శ్రీచక్ర):**

కర్నూలు నగరంలోని ఎస్టీబీసీ కళాశాల మైదానంలో నిర్వహించిన బంగారుపేట ప్రీమియర్ లీగ్ సీజన్ 3 క్రికెట్ టోర్నమెంట్‌ను కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని అనంతరం ఆయన మాట్లాడారు. బంగారుపేట ప్రాంతానికి చెందిన యువత క్రికెట్‌లో పాల్గొనేలా ప్రోత్సహిస్తూ క్రీడలు నిర్వహిస్తున్న నిర్వాహకులకు భరత్ ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఒక్కరికీ శారీరక వ్యాయామం అవసరమన్నారు. ఇతరులు సైతం క్రీడల్లో పాల్గొనేలా చైతన్యం తీసుకురావాలని క్రీడాకారులకు ఆయన సూచించారు. క్రీడల వల్ల శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత కలుగుతుందని తెలిపారు. ఈ పోటీల్లో మొదటి స్థానం, రెండవ స్థానం సంపాదించిన జట్లకు తమ టి.జి.వి సంస్థల తరుపున నగదు బహుమతి అందిస్తానని టి.జి భరత్ ప్రకటించారు. కర్నూల్లో క్రీడలకు తామెప్పుడూ సహకారం అందిస్తూనే ఉన్నామని ఆయన అన్నారు. ఇక క్రీడాకారులకు ఓటమి ఎదురైనా కుంగిపోకుండా సాధన చేయాలని టి.జి భరత్ ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సురేష్, శేఖర్, శివ, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## నల్ల చట్టాలను వెంటనే రద్దు చేయాలని నిరసన



**యర్రగొండపాలెం, మార్చి14 (శ్రీచక్ర) :**

మూడు వ్యవసాయ నల్ల చట్టాలను వెంటనే రద్దు చేయాలని రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేవుండ్ల శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఢిల్లీలో జరిగే రైతు మహా ధర్నా కార్యక్రమానికి మద్దతుగా గురువారం ఎర్రగొండపాలెంలోని పూల సుబ్బయ్య విగ్రహం ముందు నిరసన తెలిపారు. రైతు సంఘం నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు టీసీహెచ్ చెన్నయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, రైతులు పాల్గొన్నారు.

## ఫిజియోథెరపీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



**యర్రగొండపాలెం, మార్చి14 (శ్రీచక్ర) :**

ఫిజియోథెరపీ సేవలను చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని పుల్లలచేరువు మండల విద్యాశాఖ అధికారులు శామ్యూల్ జాన్, ఇందిరా దేవి అన్నారు. బుధవారం విద్య వనరులు కేంద్రంలో జరుగుతున్న సేవలను వారు పరిశీలించారు. తల్లిదండ్రులు పలు సలహాలు సూచనలు అందించారు. వైద్యులు అంకారవు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పరీక్షలు రాసి మంచి ఉత్తీర్ణత సాధించాలి



**యర్రగొండపాలెం, మార్చి14 (శ్రీచక్ర) :**

ఎర్రగొండపాలెంలోని కృష్ణవేణీ టాలెంట్ స్కూల్ గురువారం 10వ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్ష పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రేట్ సైకాలజిస్ట్ సింగంసెట్టీ అభిషేక్, దారపు నాగి రెడ్డి పాల్గొని పరీక్ష భయాన్ని జయించటం ఏల అనే అంశంపై అవగాహన, కౌన్సెలింగ్ ఇచ్చారు. ఎటువంటి ఆలోచనలు పెట్టుకోకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసి మంచి ఉత్తీర్ణత సాధించాలన్నారు. డాక్టర్ కృష్ణ, ఇన్చార్జి రెహమాన్ పాల్గొన్నారు.

## చిలకలూరిపేటలో సభ ఏర్పాట్లను పరిశీలించిన:ఎరిక్షన్ బాబు



**యర్రగొండపాలెం, మార్చి14 (శ్రీచక్ర) :**

ఈనెల 17న చిలకలూరిపేటలో జరగబోవు టీడీపీ- జనసేన, బీజేపీ ఉమ్మడి మహాసభ వేదిక ఏర్పాట్లను గురువారం ఎర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు పరిశీలించారు. జరగబోవు సభను ఎర్రగొండపాలెం ప్రజలు హాజరై, విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇదే సభకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, పలువురు ముఖ్య నాయకులు రానున్నారు.

# 400ల బైకులతో భారీ ర్యాలీ నిర్వహించి టీడీపీ లో చేరిన ఆకుపాటి





- బైకుల హారాన్ లతో, బాణాసంచా మోతలతో దద్దరిల్లిన పట్టణ వీధులు
- ఆకుపాటి ఆధ్వర్యంలో 200 మందికి పైగా టిడిపిలో చేరిక
- జై ఉగ్ర జై ఆకుపాటి నినాదాలతో హెూరెత్తిన పువ్వాడి కన్వెన్షన్ హాల్
- 2500 మందికి పైగా టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు హాజరు

**పామూరు, మార్చి 14 (శ్రీచక్ర) :**

గత కొద్ది రోజులుగా పామూరు పట్టణంలో జరుగుతున్న వివిధ కారణాలతో, వైసిపి కార్యక్రమాలకు దూరంగా ఉంటూ టిడిపిలో చేరబోతున్నారు అని విస్తృతంగా ప్రచారం జరుగుతున్న పట్టణ రెండవ ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్, వైసీపీ మండల ప్రచార కార్యదర్శి నీరు కట్టు నాయబ్ రసూల్, పలువురు మిత్రులు, పలువురు మాజీ ప్రజా ప్రతినిధులతో కలిసి గత చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సుమారు 400 కు పైగా బైకులతో పట్టణ వీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించి 200 మందికి పైగా వైసీపీ కార్యకర్తలను టిడిపిలోకి డాక్టర్ ఉగ్ర సమక్షంలో ఆహ్వానించారు. పువ్వాడి కన్వెన్షన్ హాల్ వరకు జరిగిన ఈ భారీ ర్యాలీలో ఆద్యంతం జై ఉగ్ర జై ఆకుపాటి అంటూ నినాదాలతో యువకులు హెూరోత్తించారు. అనంతరం పువ్వాడి కన్వెన్షన్ హాల్లో జరిగిన సమావేశంలో 200 మంది వైసీపీ నాయకులకు కార్యకర్తలకు టిడిపి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించిన డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి. ఈ సందర్భంగా ఉగ్ర మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పరిపాలనను, అభివృద్ధి నిరోధక పరిపాలనను తరిమివేయాలని, వైసీపీ అభ్యర్థులను ఓడించి ఇంటికి పంపాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు పట్టణ ప్రముఖులు, పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు, కాపు సామాజిక వర్గ నేతలు భారీగా పాల్గొన్నారు. సుమారు 2500 మందికి పైగా పార్టీ నాయకులకు కార్యకర్తలకు భోజనం వసతి కల్పించిన ఆకుపాటి రమణయ్య, వెంకటేష్ లు.

**వచ్చేవారం పామూరు వైసీపీలో భారీ ప్రకంపనం..**

రాబోవు రెండు మూడు రోజుల్లో ఒక ముస్లిం మైనార్టీ నాయకుడు, సేవా తత్పరుడు, ఒక్క రూపాయి ఆశించకుండా వైసిపి పార్టీకి అండగా నిలిచిన పట్టణ ప్రముఖులు టిడిపి తీర్థం స్వీకరించబోతున్నారు. డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రముఖ ముస్లిం నాయకుడితో సుదీర్ఘ మంతనాలు జరిపిన పిమ్మట రాబోవు రెండు మూడు రోజుల్లో టిడిపిలోకి చేరికకు రంగం సిద్ధమైనట్లు ప్రచారం కొనసాగుతుంది. రాబోవు రోజుల్లో పామూరు పట్టణంలో వైసీపీ పరిస్థితి ఎలా ఉండబోతుందో ఊహించలేము అని వైసీపీ నాయకులే బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నారు.

**ఇద్దరు వార్డు మెంబర్లు, ఇద్దరు ఎంపీటీసీలు టిడిపిలో చేరికకు రంగం సిద్ధం..**

ఇదిలా ఉంటే ప్రముఖ టిడిపి యువ నాయకుడితో మంతనాలు జరిపి టిడిపిలోకి చేరెందుకు రంగం సిద్ధం చేసుకున్న నలుగురు ప్రజాప్రతినిధులు. పట్టణంలో వైసిపి ఖాళీ అవుతుండడంతో పట్టణ వైసీపీలో అసలు ఏమి జరుగుతుంది, ఎందుకు పార్టీ అంతా ఖాళీ అవుతుంది అనేది అర్థం కాక సగటు ఓటరు తికమక పడుతున్నాడు. రాబోవు రోజుల్లో పామూరు మండలంలో ఇంకా పలువురు సర్పంచులు పలువురు ఉపసర్పంచులు టిడిపిలో చేరేందుకు వేగంగా పావులు కదుపుతున్నట్లు విశ్వసనీయ సమాచారం అందుతుంది.




## దివ్యాంగులకు పరికరాలు పంపిణీ చేసిన చంద్రశేఖర్

**యర్రగొండపాలెం, మార్చి14 (శ్రీచక్ర) :**

ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెంలోని డా. బీర్ అంబేద్కర్ ఆడిటోరియంలో దివ్యాంగులకు నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ పరికరాలను పంపిణీ చేశారు. అలాగే వికలాంగులుగా ట్రై సైకిల్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.





## యర్రగొండపాలెం సచివాలయం 4 ను విజిట్ చేసిన సచివాలయాల కన్వీనర్ సయ్యద్ జబివుల్లా

**యర్రగొండపాలెం, మార్చి14 (శ్రీచక్ర) :**

ఈనెల 14 వ తేదీన యర్రగొండపాలెం మండలంలో డి ఎల్ డి ఓ సాయి కుమార్ పలు సచివాలయాలు విజిట్ చేయడం జరిగింది ఆయనతో పాటు యర్రగొండపాలెం మండలం సచివాలయల కన్వీనర్ సయ్యద్ జబిబుల్లా విజిట్ చేసారు అలాగే యర్రగొండపాలెం పట్టణం లోని సచివాలయం 4 ను విజిట్ చేసి సచివాలయ సిబ్బంది తో మాట్లాడి సచివాలయ రిజిస్టర్ పరిశీలించి సచివాలయానికి వచ్చిన ప్రజలను సచివాలయాల సిబ్బంది ఎలా పనిచేస్తున్నారని అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సచివాలయాల విజిట్ లో డిఎల్‌డిఓ సాయి కుమార్ తో పాటు మండల సచివాలయ కన్వీనర్ సయ్యద్ జబిబుల్లా ఉన్నారు..!






# రైతుల పంట రుణాలను రద్దు చేయాలి






**కనిగిరి, మార్చి14 (శ్రీచక్ర) :**

దేశవ్యాప్తంగా రైతులు పంట సాగుకు తీసుకున్న రుణాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కనిగిరి నియోజకవర్గ సమితి అధ్యక్షులు గుజ్జుల బాలిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం కనిగిరి స్టేట్ బ్యాంకు వద్ద రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బి కేయంయు జిల్లా కార్యదర్శి జి పి రామారావు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం ఢిల్లీలో రైతుల, కూలీల సమస్యలను పరిష్కరించడంలో విఫలమయ్యారన్నారు. రైతుల పండించిన పంటకు మద్దతు ధర ప్రకటించాలని, నాలుగు లేబర్ కోడ్లను రద్దుచేసి ఆహార భద్రత చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో స్టేట్ బ్యాంక్ మేనేజర్ అప్పారావుకు పనితీపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డి హెచ్పిఎస్ జిల్లా కార్యదర్శి పందిటి మోహన్, ఏఐటియుసి నాయకులు పవన్ కుమార్,ఆచారి, సుజాత, కుమారి, నారాయణమ్మ, అంకమ్మ, సునీత, యోహాను తదితరులు పాల్గొన్నారు.

# షంసూర్ బ్రదర్స్ తో డాక్టర్ ఉగ్ర భేటీ.

- **తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించిన ఉగ్ర,పువ్వాడి, బొల్లా నరసింహారావు.**



**పామూరు, మార్చి 14 (శ్రీచక్ర) :**

సేవా కార్యక్రమాలకు పెట్టింది పేరు బాలేరంతూ సాహెబ్. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ఆయన చూపిన మార్గాన్ని అనుసరిస్తూ ఆయన కుమారులు ప్రజా సేవలో, పేద కుటుంబాలను ఆదుకోవడంలో తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ పామూరు మండలంలో పరిచయం చేయాల్సిన అవసరం లేని కుటుంబం గా ముందుకు సాగుతున్నారు. అలాగే ఏ పార్టీలో ఉన్న ఆ పార్టీ కొరకు నిస్వార్ధంగా, వారి సొంత నిధులే ఖర్చు చేసుకుంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. గడచిన ఐదేళ్ల కాలంలో వైసీపీలో ఉండి ఒక్క రూపాయి ఫలితమాసించకుండా పార్టీకి ఎనలేని సేవ చేశారు. కానీ ప్రస్తుత రాష్ట్ర పరిస్థితుల దృష్ట్యా, రాష్ట్రం ఎదుర్కొంటున్న పలు సమస్యల దృష్ట్యా, అనుభవజ్ఞుడైన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావలసిన అవసరం, కనిగిరి నుంచి ఎంతటి సమస్యనైనా చిటికలో పరిష్కరించగల సమర్ధుడు డాక్టర్ ముక్కు ముగ్గురు నరసింహారెడ్డి విజయం అవసరమని స్థానిక టిడిపి నాయకులు అన్నారు. ఆ క్రమంలో డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గురువారం సాయంత్రం శంషుర్ బ్రదర్స్ తో ప్రత్యేకంగా సమావేశమై, తెలుగుదేశం పార్టీలోకి రావాలని స్థానిక నాయకులతో కలిసి వారిని ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా ఉగ్ర మాట్లాడుతూ బాలేరంతూ సాహెబ్ కుటుంబ సభ్యులు రాష్ట్ర పరిస్థితుల దృష్ట్యా మంచి నిర్ణయం తీసుకొని తెలుగుదేశం పార్టీలోకి వస్తే వారికి సముచిత స్థానం కల్పిస్తామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా షేక్ షంషూర్ , హాజీ గౌస్ లు మాట్లాడుతూ డాక్టర్ ఉగ్ర ఆహ్వానాన్ని స్వీకరించి మిత్రులతో, కుటుంబ సభ్యులతో కలిసి రెండు మూడు రోజుల్లో తెలుగుదేశం పార్టీలో చేరడం జరుగుతుంది అని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో షేక్ గౌస్ బాషా, షేక్ కాజా రహమతుల్లా, మాచర్ల రెహ్మాన్, కోడిగుంపల నాయిబ్ రసూల్, ఆర్ఆర్ రఫీ, పత్తు మస్తాన్, షేక్ చిన్న హజరత్, మాయ మస్తాన్, పులి నాయబా, షేక్ కాజా రసూల్ కావేరి పలువురు ముస్లిం మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు సమక్షంలో టిడిపిలో చేరిన అమానిగుడిపాడు గ్రామ దళిత వైసీపీ నాయకులు

**ఎర్రగొండపాలెం, మార్చి14 (శ్రీచక్ర) :**






యర్రగొండపాలెం మండలం అమానిగుడిపాడు గ్రామ సర్పంచ్ వైదన కోటేశ్వరరావు ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు, వైసీపీ తరపున ఎంపీటీసీ గా పోటీ చేసిన ఎనుములేటి వెంకట కోటయ్యతో పాటు మందా సుబ్బరాయుడు, ఎనుములేటి బెంజిమెన్, మందా కొండయ్య, చాట్ల సుధాకర్ యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు సమక్షంలో టిడిపిలో చేరారు. వారికి ఎరిక్షన్ బాబు పార్టీ కండువాలు వేసి టిడిపిలోకి ఆహ్వానించారు. ఎంపీటీసీ అభ్యర్థిగా ఉన్నప్పటినుండి వైసీపీ కి కష్టపడినా తగిన గుర్తింపు ఇవ్వకపోవడంతో, అలాగే తమ గ్రామ అభివృద్ధి టిడిపితోనే సాధ్యమని అందుకే తాము టిడిపిలో చేరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్టుమెంట్ జనరల్ సెక్రటరీ గుడిపాటి రంగనాయకులు



**కనిగిరి, మార్చి14 (శ్రీచక్ర) :**

ఏపీ కాంగ్రెస్ పార్టీఅధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆదేశాలు మేరకు ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ విజయవాడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించడం జరిగింది. ఈ కమిటీలో ఆంద్రప్రదేశ్ కాంగ్రెస్ ఎస్సీ డిపార్ట్మెంట్ జనరల్ సెక్రటరీ గా కనిగిరి నియోజక వర్గానికి చెందిన గుడిపాటి రంగనాయకులు నియమితులైనారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ఎస్సీ డిపార్మెంట్ జనరల్ సెక్రటరీ గుడిపాటి రంగనాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకు రావడానికి తమవంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. ప్రజలు సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకొని సమస్యలను తీర్చుటకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. నాకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ఎస్సీ డిపార్ట్మెంట్ జనరల్ సెక్రటరీ గా నియమించిన ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల,ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ చైర్మన్ కొరివి వినయ్ కుమార్, స్టేట్ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ సాకే శంకర్ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్ వలి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేశారు.

## తొంట్ల వెంకట రెడ్డి నూతనంగా సర్పంచి ప్రమాణస్వీకారంలో ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి తెలుగుదేశం పార్టీ గూడూరి ఎరుషణ్ బాబు

**ఎర్రగొండపాలెం, మార్చి14 (శ్రీచక్ర) :**






పుల్లల చెరువు మండలం పిడికిటివారిపల్లే గ్రామంలో గ్రామ సర్పంచ్ గా తోంట్ల వెంకట రెడ్డి ప్రమాణ స్వీకారం సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రమాణ స్వీకార మహొత్సవ కార్యక్రమంలో పాల్గొన్న యర్రగొండ పాలెం నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు అనంతరం ఈ కార్యక్రమంలోనే గ్రామ వాలంటీర్ పుల్లెలుగుల రాంబాబు, బొందలపాటి వెంకటేశ్వర్లు, పిడికిటి నడిపి సుబ్బయ్య యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు సమక్షంలో టీడీపీలో చేరారు. గ్రామంలో భారీ ర్యాలీగా సచివాలయం వద్దకు చేరుకుని ప్రమాణ స్వీకారం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా గంజివారిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల వీడ్కోలు కార్యక్రమం

**యర్రగొండపాలెం, మార్చి14 (శ్రీచక్ర) :**





పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించి పాఠశాల కు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొని రావాలని పాఠశాల హెడ్ మాస్టర్ డి. ఆంజనేయులు కోరారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ సుబ్బారెడ్డి, వెన్నా రమణారెడ్డి, తిరుమలరెడ్డి వీరారెడ్డి, స్కూల్ చైర్మన్ గంజి సుబ్బారెడ్డి, విద్యారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి.

# వైసీపీ పార్టీ కార్యాలయం ప్రారంభం

**యర్రగొండపాలెం, మార్చి14 (శ్రీచక్ర) :**





ప్రకాశం జిల్లా ఎర్రగొండ పాలెం లోని కొలుకుల రహదా రిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయాన్ని ఇన్ ఛార్జ్ తాటిపర్తి చంద్రశేఖర్ గురువారం ప్రారంభించారు. నియోజకవర్గ వైసిపి నాయకులకు, ప్రజలకు అందుబాటులో ఉండేందుకు పార్టీ కార్యాలయం ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఐదు మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# టిడిపి జనసేన బీజేపీ నినాదాలతో మార్మోగిన పాత అన్నసముద్రం గూడూరి ఎరుషన్ బాబు

- **పూలవర్షంతో, హారతులతో ఘన స్వాగతం పలికిన మహిళలు**





**ఎర్రగొండపాలెం, మార్చి14 (శ్రీచక్ర) :**

త్రిపురాంతకం మండలం పాత అన్నసముద్రం గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్న యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు మరియు జనసేన ఇంచార్జ్ పాకనాటి గౌతమ్ రాజ్. ఈ సందర్భంగా గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. పూలవర్షంతో, మహిళలు హారతులతో ఘన స్వాగతం పలికారు. నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టో లో భాగంగా టిడిపి-జనసేన-బీజేపీ కూటమి అధికారంలోకి వచ్చాక ప్రతి ఒక్కరికి మేలు జరుగుతుందని ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి తెలుగుదేశం పార్టీ గూడూరి ఎరుషన్ బాబు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రి చేసి సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎర్రగొండపాలెం నియోజక వర్గంలో ఉన్నటువంటి వెలుగొండ ప్రాజెక్టుకి నీళ్లు తెప్పించే బాధ్యత నారా చంద్రబాబు నాయుడుదే ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు టిడిపి మండల అధ్యక్షులు బిజెపి నాయకులు ప్రజలతో మాట్లాడి మహాశక్తి పథకం ద్వారా మహిళలకు మరియు ప్రజలకు అందించే పథకాల గురించి కరపత్రాలను పంచి వివరించారు. రాబోయే ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ జనసేన బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రంపచోడవరం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా మిరియాల శిరీష దేవి





**వంతల రాజేశ్వరికి చెక్ పెట్టిన టిడిపి అధిష్ఠానం**

**చింతూరు, మార్చి14(శ్రీచక్ర) :**

రంపచోడవరం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా మిరియాల శిరీష దేవి పేరును టిడిపి అధిష్టానం ఖరారు చేసింది.దీంతో మిరియాల శిరీష దేవి వర్గం ఆనందోత్సవాలు జరుపుకుంటున్నారు.రంపచోడవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జిగా ఉన్న వంతల రాజేశ్వరిని కాదని టిడిపి అధిష్టానం మిరియాల శిరీష దేవి పేరు ఖరారు చేయడం పట్ల టిడిపి శ్రేణుల్లో ఒకింత అసహనం వ్యక్తం అవుతున్నట్లు తెలుస్తుంది.రంపచోడవరం నియోజకవర్గంలోని 11 మండలాలలోని ప్రజలకు వంతల రాజేశ్వరి పరిచయం అవసరం లేని వ్యక్తి.గతంలో ఎమ్మెల్యేగా పనిచేసిన వంతల రాజేశ్వరి,ప్రస్తుతం రంపచోడవరం నియోజకవర్గం టిడిపి ఇన్చార్జిగా బాధ్యతలు చేపడుతున్నారు.రంపచోడవరం నియోజకవర్గంలో టిడిపి బలోపేతానికి వంతల రాజేశ్వరి ఎనలేని కృషి చేసిందని చెప్పుకోవచ్చు.టిడిపి అధిష్టానం వంతల రాజేశ్వరికి మళ్ళీ ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పిస్తుందని టిడిపి శ్రేణులు భావించాయి.కానీ అనూహ్యంగా టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా మిరియాల శిరీష దేవి పేరు ఖరారు చేయడం పట్ల పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.ఎమ్మెల్యే అభ్యర్థిగా వంతల రాజేశ్వరి పేరు ప్రకటించకపోవడం పట్ల రాజేశ్వరి వర్గం ఏ విధంగా స్పందిస్తుందో ఎదురుచూడాల్సి ఉంది.ఎమ్మెల్యే అభ్యర్థి ప్రకటన తర్వాత రంపచోడవరం నియోజకవర్గంలోని టిడిపిలో ఎటువంటి పరిణామాలు చోటు చేసుకుంటాయో చూడాల్సి ఉంది.

# రాష్ట్రంలో విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యత

**రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు**







**భీమవరం/నరసాపురం, రూరల్ మార్చి 14 (శ్రీచక్ర) :**

రాష్ట్రంలో విద్యకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. నరసాపురం మండలంలోని పెద్ద మైనవాని లంక లో గురువారం రెండో విడత నాడు నేడు నిధులు రూ:1.20 కోట్లతో నిర్మించిన జిల్లా పరిషత్ హై స్కూల్ అదనపు తరగతి గదులు, రూ:30, లక్షలు ఎం జి ఎన్ ఆర్ జి ఈ ఎస్ నిధులతో నిర్మించిన వివిధ సిమ్మెంటు రహదారులును ప్రారంభోత్సవం, రూ:30, లక్షలతో నిర్మించే సిమెంట్ రహదారి కి శంకుస్థాపన రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు చేశారు. ఈ సందర్భంగా పెదమైన వాని లంక జిల్లా పరిషత్ హై స్కూల్ వద్ద జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ఈ గ్రామంలో పూర్వం నుండి ఉన్న హై స్కూల్ని పునర్నిర్మాణం చేయటం జరిగిందన్నారు. గ్రామంలో రూ:2,కోట్లు హై స్కూలు, ఎలిమెంటరీ స్కూల్ కి నిధులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. నరసాపురం నియోజకవర్గంలో ఉన్నత పాఠశాలలు, ఎలిమెంటరీ స్కూలు కు పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేసి అభివృద్ధి చేయడం జరిగిందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మంచి విద్యను అందించాలని అన్ని మౌలిక సదుపాయాలతో సుందరంగా పాఠశాలను నిర్మించడం జరిగిందన్నారు. విద్య కోసం ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులు మధ్యలో స్కూల్లు మానకుండా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని చెప్పారు. అమ్మ ఒడి, విద్యా దీవెన, విద్యా కానుక, వసతి దీవెన, అమలు చేస్తూ పేద విద్యార్థులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని చెప్పారు. మధ్యాహ్న భోజన పథకం ఒకటి నుండి పది తరగతుల వరకు అమలు చేస్తూ యూనిఫామ్, స్కూలు బుక్స్, షూస్, ట్రైతో సహా ఉచితంగా ప్రభుత్వం అందిస్తుంది అన్నారు. పెదమైనవాని లంక హైస్కూలును చుట్టూ కాంపౌండ్ తో సహా సుందరంగా తయారు చేసే అన్ని మౌలిక సదుపాయాలను కల్పిస్తామని అన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా నరసాపురం నియోజకవర్గంలో ఐదు జూనియర్ కాలేజీలు, ఆక్వా యూనివర్సిటీ ప్రభుత్వం నుండి మంజూరు చేయించు కోవడం జరిగిందన్నారు. గ్రామంలో రూ:9, కోట్లు తో వివిధ అభివృద్ధి పనులను చేయడం జరిగిందన్నారు. ఓవర్ హెడ్ ట్యాంకు పైప్ లైన్ నిర్మాణం నిధులు మంజూరు చేసి పనులు చేపట్టడం జరిగిందన్నారు. గ్రామంలోని అర్హులైన వారందరికీ ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలును అందిస్తున్నామని రాష్ట్రప్రభుత్వం ప్రసాద్ రాజు చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ తిరుమని నాగరాజు, జడ్పిటిసి బొక్క రాధాకృష్ణ, వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్ నాయుడు, జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షులు అంద్రాజు చల్లారావు, గ్రామ సర్పంచ్ కొల్లాటి కనకదుర్గ, మండల వైఎస్సార్సీపీ పార్టీ అధ్యక్షులు దొంగ మురళీకృష్ణ, ఎంపీటీసీ తాతారావు, గొడుగు జనార్దన్ రావు చిన్నమిల్లి చందు తిరుమని రామకృష్ణంరాజు తిరుమని కాంతారావు, ఒడుగు శ్రీను, ఒడుగు వీర వెంకట సత్యనారాయణ, కోపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు నాగరాజు, స్కూల్ పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు కుమార్, ఎం ఈ ఓ పుష్పరాజ్యం, ఏఈ వై నాగేశ్వరరావు, హెచ్ ఎం రత్న కుమారీ, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రాచమల్లు డిసిసి బ్యాంకు ఆధునీకరణకు భూమి పూజ



**ప్రొద్దుటూరు, మార్చి 14 (శ్రీచక్ర) :**

స్థానిక వైఎంఆర్ కాలనీలోని డిసిసి బ్యాంకు భవనం ఆధునీకరణకు గురువారం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, డిసిసి బ్యాంకు చైర్మన్ మల్లెల ఝాన్సీ తో కలిసి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ త్వరలో వైఎంఆర్ కాలనీలో ప్రస్తుతం డిసిసి బ్యాంకు వున్న స్థానంలోనే అధునాతన భవనాన్ని నిర్మించి, వేగంగా, ఖాతాదారుల సేవలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామని వివరించారు. అనంతరం ఆప్కాబ్ చైర్మన్ మల్లెల ఝాన్సీ మాట్లాడుతూ దాదాపు 50 సంవత్సరాల క్రితం ప్రొద్దుటూరు పట్టణంలో డిసిసి బ్యాంకు భవనాన్ని నిర్మించారని, ప్రస్తుతం అది పాతబడి ఖాతాదారులకు ఇబ్బంది కరంగా మారిందని వివరించారు. ఈ తరుణంలోనే ఈ భవనాన్ని ఆధునీకరణ చేయనున్నామని తెలిపారు. 8 నెలల్లో పనులు పూర్తవుతాయన్నారు. లాకర్ రూములను అలాగే వుంచి నిర్మాణం చేపట్టి, భవనం పూర్తయిన తర్వాత లాకర్ రూములను నిర్మిస్తామని, ఇక్కడ ఖాతాదారుల సేవలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా కంటైనర్ల ద్వారా సేవలు కొనసాగిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, పట్టణాధ్యక్షుడు కామిశెట్టి బాబు, వైసీపీ నాయకులు, డిసిసి బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

# సత్యప్రభకే.. ప్రత్తిపాడు టీడీపీ టికెట్

- రెండోజాబితాలో ప్రకటించిన చంద్రబాబు
- ఆనందంలో రాజా అభిమానులు
- సంబరాల్లో టీడీపీ శ్రేణులు



**ప్రత్తిపాడు, మార్చి 14 (శ్రీచక్ర) :**

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వరుపుల సత్య ప్రభ రాజాని ఎమ్మెల్యే అభ్యర్థిగా గురువారం తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకులు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు.2019 ఎన్నికల్లో సత్య ప్రభరాజా భర్త వరుపుల రాజా వైసిపిపై స్వల్ప మెజారిటీతో ఓడిపోవడం, మరియు ఇటీవల ఆయన గుండెపోటుతో దుర్మరణం చెందడం,నియోజకవర్గంలో రాజా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు తన సొంత ఖర్చుతో నిర్వహించడం,ఈ పరిణామాల వల్ల,సత్యప్రభకి నియోజకవర్గంలో విపరీతమైన సానుభూతి ఏర్పడింది.ఈ పరిణామాలను బేరీజు వేసుకుని నారా చంద్రబాబు నాయుడు ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ అభ్యర్థిగా ఆమెను ప్రకటించచారు.ఈ సందర్భంగా నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు హర్షం వ్యక్తం చేసారు.పలు చోట్ల టీడీపీ అభిమానులు,కార్యకర్తలు బాణాసంచా కాల్చి స్వీట్లు తినిపించికొని సంబరాలు జరుపుకున్నారు.

# అందరం కలిసి ప్రొద్దుటూరు లో 100% టిడిపి జెండాను ఎగరవేస్తాం

- మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి



**ప్రొద్దుటూరు, మార్చి 14 (శ్రీచక్ర) :**

అందరం కలిసి ప్రొద్దుటూరు నియోజకవర్గంలో 100% టిడిపి జెండాను ఎగరవేస్తామని మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి తెలిపారు. గురువారం స్థానిక నెహ్రూ రోడ్డులోని టీడీపీ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తనను టిడిపి అభ్యర్థిగా అధిష్టానం గుర్తించటానికి కారణం ప్రొద్దుటూరు ప్రజలేనని, వారికి అలాగే టికెట్ ఖరారు చేసిన అధినేత నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ బాబు లకు ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. రానున్న ఎన్నికలలో ప్రొద్దుటూరు నియోజకవర్గం నుండి నలుగురు నాయకులు టిడిపి టికెట్ కోసం పోటీ పడగా, టిడిపి నిర్వహించిన సర్వేలలో దాదాపు 72 శాతం మంది ప్రజలు తన అభ్యర్థిత్వాన్ని కోరుతున్నట్లు తెలియచేయగా, సర్వేల ఆధారంగా అధిష్టానం తనకు టికెట్ ఖరారు చేసిందని, మరో నాలుగు రోజులలో టికెట్ ఆశించి భంగపడ్డ నేతలను కలుపుకొని వెళ్లి ప్రచారం కొనసాగిస్తామని, నియోజకవర్గంలో టిడిపి జెండా ఎగురవేస్తామని ఆశాభావం వ్యక్తం చేస్తూ, సమిష్టి కృషితో రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి వచ్చేలా చేస్తామని భరోసా ఇస్తూ, మరో మారు ప్రొద్దుటూరు ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఆసం రఘురామిరెడ్డి, యువ నాయకులు నంద్యాల కొండారెడ్డి, మాజీ టిడిపి పట్టణాధ్యక్షులు ఘంటశాల వెంకటేశ్వర్లు, నాయకులు చీమల రాజశేఖరరెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.

# నా వల్ల ప్రొద్దుటూరు అభివృద్ధి జరిగి ఉంటే తానకు ఓటు వేయండి

**ప్రొద్దుటూరు, మార్చి 14 (శ్రీచక్ర) :**

ప్రొద్దుటూరు నియోజకవర్గం లో వైసిపి ప్రభుత్వం వల్ల అభివృద్ధి జరిగి ఉంటే వైసిపికి ఓటు వేయండి అని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు.ప్రొద్దుటూరు పట్టణంలో గత 27 రోజులుగా నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఎన్నికల ప్రచారం గురువారం ప్రొద్దుటూరు మున్సిపల్ పరిధిలోని 5వ వార్డులో సాగింది. ఈ సందర్భంగా భారీ గజమాలతో ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డికి, యువనేత గండ్లూరు వీర శివారెడ్డికి 5 వ వార్డు యువత ఘన స్వాగతం పలికారు. 5 వ వార్డులో అడుగడుగునా ఆయనకు వార్డు ప్రజలు జననీరాజనం పలికారు. వైసీపీ పార్టీ మీకు మంచి చేసి ఉంటే ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా అవినాష్ రెడ్డిని, సీఎంగా జగన్ మోహన్ రెడ్డి ని మరొకసారి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనలో ప్రజలు పొందిన సంక్షేమం, నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి గత పాలనలో జరగలేదన్నారు. తమ పాలనకు, గత పాలనకు వ్యత్యాసం గమనించి ప్రజలు ఓటేయాలని కోరారు. గతంలో ప్రభుత్వాలకు, ప్రజలకు మధ్య చాలా దూరం వుండేదని, తాము దానిని వాలంటీర్లు, సచివాలయ వ్యవస్థ ద్వారా తగ్గించామని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు, ఆప్కాబ్ చైర్మన్ మల్లెల ఝాన్సీ, వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, ఆర్సీపిఏ మెంబర్ కాకర్ల నాగశేషారెడ్డి, వైసీపీ పట్టణాధ్యక్షుడు కామిశెట్టి బాబు, నాయకులు సానపురెడ్డి ప్రతాపరెడ్డి, పాతకోట బలరామిరెడ్డి, గోసా మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా జనసేన 11వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**వేలేరుపాడు,మార్చి14(శ్రీచక్ర):**

జనసేన పార్టీ 11వ ఆవిర్భావ దినోత్సవాన్ని వేలేరుపాడులో జనసేన నేతలు,కార్యకర్తలు గురువారం ఘనంగా జరుపుకున్నారు.జనసేన పార్టీ మండల అధ్యక్షుడు గణేశుల ఆదినారాయణ పార్టీ కార్యాలయంలో జనసేన జెండా ఎగరవేసి,కేక్ కట్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆదినారాయణ మాట్లాడుతూ 2014 మార్చి 14న పవన్ కళ్యాణ్ ఒక్కడిగా పార్టీ ప్రారంభించి అప్పటి నుండి నేటి వరకు విలువలతో కూడిన రాజకీయాలు చేస్తూ వస్తున్నారని అన్నారు.ఓటమిని సైతం లెక్కచేయకుండా పార్టీని దినదిన అభివృద్ధి చేసుకుంటూ జనసేన లేనిదే ఆంధ్ర రాజకీయాలు లేవు అనే స్థాయికి పవన్ కళ్యాణ్ తీసుకువచ్చారని అన్నారు.పవన్ కళ్యాణ్ తన కష్టార్జితంతో వచ్చే ఆదాయంతో ఆత్మహత్యలు చేసుకున్న కౌలు రైతుల కుటుంబాలకు ఒక్క కుటుంబానికి లక్ష రూపాయలు,యుద్ధంలో చనిపోయిన సైనిక కుటుంబాలకు కోటి రూపాయలు,అనాధలకు, అభాగ్యులకు మరియు తుఫాన్,ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు ఆర్థిక సాయం చేస్తూ తన మానవత్వాన్ని చాటుకున్న మహా మనిషి పవన్ కళ్యాణ్ అని అన్నారు.అలాగే వైసిపి ప్రభుత్వం చేసే ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండకడుతూ ప్రజల పక్షాన ఎన్నో పోరాటాలు చేసిన మహానుభావుడు పవన్ కళ్యాణ్ అని అన్నారు.రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో పోలవరం అసెంబ్లీ సీటు కూటమిలో ఏ పార్టీ అభ్యర్థికి ఇచ్చిన అధిష్టానం నిర్ణయం ప్రకారం జనసేన పార్టీ అభ్యర్థిగానే భావించి గెలుపు కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మేచినేని సంజయ్,దేవిరెడ్డి సుధాకర్, కోడూరి నాగు,కెచ్చల శ్రీనివాసరెడ్డి,సవలం వంశీ,కె కిరణ్,కుంజా శంకర్,గణేష్,ఎం వెంకన్న,గడ్డం బాబు, కొనపాకల సాయి,బాషా, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.



## జనసేన పార్టీ 11వ ఆవిర్భావ దినోత్సవం

**పెంటపాడు. మార్చి 14 (శ్రీచక్ర) :**

పెంటపాడు మండలం ముదునూరు గ్రామంలో జండా ఆవిష్కరణ చేసి వీర మహిళలు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన తాడేపల్లిగూడెం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీ బొలిశెట్టి శ్రీనివాస్ గారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసైనికులను బ్లేడ్ బ్యాచ్ అని కానీ రాజకీయ రౌడిలు అని మాట్లాడిన మంత్రి కొట్టు సత్యనారాయణ పై ధ్వజమెత్తారు. ఈ తాడేపల్లిగూడెం లో మంత్రి కొట్టు కన్నా గజ దొంగ ఎవడైనా ఉన్నాడా నీ అవినీతి ఏ స్థాయిలో ఉందో ఈ నియోజకవర్గ ప్రజలకు తెలుసు అని నీకు జనసేనపార్టీపై మాట్లాడే అర్హత నీకు నీ పార్టీ కి లేదు అని అన్నారు. కారోన సమయంలో ఈ నియోజకవర్గంలో జనసైనికులు, వీరమహిళలు ప్రతి ఇంటికి నిత్యావసర సరుకులు, భోజనాలు, మందులు ఇచ్చి వారు సేవ చేసారని జనసేనపార్టీ ని అనే అర్హత నీకు లేదు అని ఇంకోసారి జనసేనపార్టీ పై అవాకులు చెవాకులు పేలితే ఊరుకునేది లేదని తెలిపారు. మేము ఆస్తులు అమ్ముకొని రాజకీయం చేస్తున్నాము గజదొంగ లాగా ప్రజల దగ్గర డబ్బులు వసూలు చేసి రాజకీయం చేసే నువ్వు మా గురుంచి మాట్లాడుతావా అంటూ ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో పెంటపాడు మండల అధ్యక్షులు పుల్లా బాబీ, బీజేపీ పెంటపాడు మండల అధ్యక్షులు దత్తు ప్రసాద్, గ్రామ టీడీపీ అధ్యక్షులు గోరపాటి సింహాచలం మరియు నియోజకవర్గ జనసేనపార్టీ నాయకులు జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.





## మరో 50 ఏళ్లు మంచినీటి అవసరాలు తీర్చేలా 54 ఎకరాల్లో 74 కోట్లతో రెండవ రక్షిత మంచినీటి పథకం గూడెం ప్రజలకు వరం: లిడిప్యూటీ సీఎం కొట్టు

**తాడేపల్లిగూడెం, మార్చి 14 (శ్రీచక్ర) :**





భవిష్యత్తులో మరో 50 ఏళ్లు తాడేపల్లిగూడెం పట్టణ ప్రజల తాగునీటి అవసరాలు తీర్చే విధంగా 73 కోట్ల 43 లక్షల రూపాయల అంచనా వ్యయంతో సెకండ్ సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ పనులు చేపడుతున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ వెల్లడించారు. 54 ఎకరాల్లో 980 మిలియన్ లీటర్లు 98 కోట్ల లీటర్లు నీరు నిల్వ సామర్థ్యం గల చెరువును తవ్వడంతో పాటు రెండవ రక్షిత మంచినీటి పథకానికి సంబంధించిన అన్ని పనులు చేపట్టడం జరుగుతుందని తెలియజేశారు. తాడేపల్లిగూడెం మండలం కుంచనపల్లిలో సెకండ్ సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ పనులకు డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రెండో పంపులు చెరువు పనులు చేయడం జరుగుతుందన్నారు. అమృత్ పథకం తొలి విడతలో రూ31.64 కోట్లు, రెండో విడత లో రూ.41.79 కోట్లు కలిపి మొత్తం రూ.73.4 3 కోట్ల రూపాయలు అంచనా వ్యయంతో రెండో రక్షిత మంచినీటి పథకం పనులు చేపడుతున్నామని మంత్రి కొట్టు తెలియజేశారు. సరికొత్త ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చేపట్టే పనుల ద్వారా 30% నీరు అదనంగా నిల్వ చేసుకునే సామర్థ్యం అందుబాటులోకి వస్తుంది అన్నారు. తాడేపల్లిగూడెం పట్టణ ప్రజలకు భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని చేపడుతున్న రెండవ రక్షిత మంచినీటి పథకంతో మరో 50 సంవత్సరాల వరకు మంచినీళ్ల కోసం చూసుకోవాల్సిన పనిలేదు అన్నారు. జగనన్న కాలనీలకు 11 కోట్ల రూపాయలు వ్యయంతో మంచినీటి సరఫరా నిమిత్తం పైపులైన్లు వేసే పనులు చేపట్టినట్లు మంత్రి కొట్టు వెల్లడించారు. తాడేపల్లిగూడెం వన్ టౌన్ పరిధిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు అతి త్వరలోనే పూర్తికానున్నాయన్నారు. టూ టౌన్ కు సంబంధించి మరో 112 కోట్ల రూపాయలు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు మంజూరయ్యాయని వెల్లడించారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గం లో రోడ్లు, మంచినీటి పథకాలకు సంబంధించి రూ.244 కోట్లు మంజూరు చేయించి పనులు మొదలుపెట్టి ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. తాను ఎమ్మెల్యేగా లేని 2009 నుంచి 2019 వరకు 10 ఏళ్ల పాటు పాలకులు నియోజకవర్గాన్ని తీవ్ర నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. ప్రతిపక్షాలకు రాజకీయాలు తప్ప ప్రజా సమస్యలు పట్టవని ధ్వజమెత్తారు. సెకండ్ సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ పనులను సకాలంలో పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ ఆదేశించారు. తొలుత మంత్రి కొట్టు ఎస్ఎస్ ట్యాంక్ పనులకు భూమి పూజ చేసి, శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్పిడి సంపత్ కుమార్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, సిజిఎఫ్ కమిటీ మెంబర్ కర్రి భాస్కరరావు, విజయవాడ కనకదుర్గమ్మ దేవస్థానం ట్రస్ట్ బోర్డు ప్రత్యేక ఆహ్వానితులు చెన్నా జనార్దన్ రావు, వైఎస్ఆర్ సీపీ నాయకులు కొట్టు విశాల్, మున్సిపల్ కమిషనర్ డాక్టర్ అనపర్తి శామ్యూల్, మున్సిపల్ ఇంజనీర్ డి మురళీకృష్ణ, ప్రజారోగ్య శాఖ ఇంజనీరింగ్ విభాగం సూపరింటెండెంట్ ఇంజనీర్ సుధాకర్ బాబు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటరమణ, డి ఈ విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## 5వ వార్డులో బలమైన నాయకులు పార్టీలోకి చేరిక



**ప్రొద్దుటూరు, మార్చి 14, (శ్రీచక్ర) :**

5వ వార్డులో బలమైన నాయకులు పార్టీలోకి చేరడం సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో నియోజకవర్గ వైసీపీ పార్టీలో చేరికలు తమ విజయాన్ని మరింత సులభతరం చేస్తున్నాయని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన ఎన్నికల ప్రచారంలో భాగంగా స్థానిక 5వ వార్డులో పర్యటించిన నేపథ్యంలో వార్డు లో టిడిపి నుండి వైఎస్ఆర్సిపి లోకి పలువురు నాయకులు చేరారు. పుత్త సుబ్బారెడ్డి ,లక్ష్మీనారాయణ రెడ్డి సోదరులు, వారితో పాటు దాదాపు 5వ వార్డు నుండి 500 కుటుంబాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు వారందరికీ పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి రాచమల్లు రమాదేవి, తనయుడు రాచమల్లు రాఘవేంద్ర రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు, ఆప్కాబ్ ఛైర్మన్ మల్లెల ఝాన్సీ, వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, పట్టణాధ్యక్షుడు కామిశెట్టి బాబు, తదితరులు పాల్గొన్నారు.

## వేసవి సందర్భంగా వ్యాపారస్తులకు గొడుగులు పంపిణీ చేస్తున్న వైసీపీ నాయకులుపాతకోట బలరామిరెడ్డి



**ప్రొద్దుటూరు, మార్చి 14, (శ్రీచక్ర) :**

ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మీద అభిమానముతో గురువారం ప్రొద్దుటూరు పట్టణంలో .వ్యాపారాలు చేసుకుంటున్న చిరు వ్యాపారులకు మరియు కొంతమంది చేతివృత్తులు చేసుకుంటున్నా వారికి ఎండాకాలంలో వడదెబ్బ తగలకుండా వారికి వైసీపీ నాయకులు పాతకోట బలరామిరెడ్డి, రామాపురం యాకోబ్, అక్రమ్, శ్రీ క్యాటరింగ్ అధినేత శ్రీనాథ్ వైఎస్ఆర్సిపి పార్టీకి సంబంధించిన పెద్ద గొడుగులను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుతం వేసవి కాలం ప్రవేశించిన తరుణంలో వీధి వ్యాపారులు, చిరు వ్యాపారులు ఎండకు ఇబ్బంది పడరాదనే ఉద్దేశ్యంతో తాము వైసీపీ తరపున వారి ఆరోగ్య పరిరక్షణ కొరకు ఈ చిరు సహాయం అందించామని వివరించారు.

## అమ్మానాన్నలకు వందనం..

**తాడేపల్లిగూడెం. మార్చి14.(శ్రీచక్ర) :**




స్థానిక రామారావుపేట లో గల పూర్ణోదయ పాఠశాల నందు ఈరోజు అమ్మ, నాన్నలకు వందనం అనే కార్యక్రమం మరియు 10వ తరగతి విద్యార్థులకు అవగాహనా సదస్సు నిర్వహించినారు. ఈ కార్యక్రమమునకు మండల విద్యాశాఖాధికారి-2 శ్రీమతి పి.ఎం.కె. జ్యోతిగారు, విజ్ఞాన్ చిరంజీవిగారు ముఖ్య అతిథులుగా విచ్చేసినారు. ఈ కార్యక్రమములో ముందుగా 10 వ తరగతి విద్యార్థులచే వారి తల్లిదండ్రులకు పాదాభిషేకం చేయించి, వారిని సత్కరించారు. శ్రీమతి పి.ఎం.కె. జ్యోతిగారు మాట్లాడుచూ విద్యార్థులు కబుర్లు , మొబైల్ ఫోన్స్ ఉపయోగించటం తగ్గించుకోవాలని ఫోన్స్ ఎక్కువగా ఉపయోగించటం వలన జ్ఞాపకశక్తి తగ్గుతుందని, నిద్రలేమితో భాదపడతారని, ఏకాగ్రతతో చదివి, చదివిన వాటిని మననం చేసుకోవాలని వాటిని చక్కటి చేతి రాతతో జావాబులు రాయాలని విద్యార్థులకు చెప్పినారు. తల్లితండ్రులు పిల్లలతో స్నేహంగావుండాలని వారిని ప్రతీరోజు స్కూల్ విషయాలు అడిగితెలుసుకోవాలని అన్నారు. తల్లిదండ్రులకు పాదాభిషేకం అనే కార్యక్రమము నిర్వహించినందుకు పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమములో పాఠశాల ప్రిన్సిపాల్ పచ్చిపాల శివ శంకర్, అనంత లక్ష్మి, ధనరాజ్, మోసెస్, వెంకటేశ్వర రావు, ఖాన్ మరియు ఉపాధ్యసిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



email: sreechakratelugu@gmail.com
శ్రీచక్ర
పశ్చిమ గోదావరి

## కొత్తూరు గిరిజన నిర్వాసితులకు గృహాలు ఇవ్వాలి



**కుక్కునూరు, మార్చి 14 (శ్రీచక్ర) :**

మర్రిపాడు ఆర్ అండ్ ఆర్ కాలనీల్లో నిర్మించిన ఇల్లులను నిర్వాసితులకు ఇవ్వాలని సీపీఎం మండల కమిటీ సభ్యులు యర్నం సాయికిరణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నాడు మర్రిపాడు సచివాలయం ప్రారంభానికి వచ్చిన ఎమ్మెల్యే బాలరాజు సతీమణి వైసీపీ నియోజకవర్గ ఇంచార్జి రాజ్యలక్ష్మికి సమస్యలుతో కూడిన వినతిపత్రాన్ని సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సాయికిరణ్ మాట్లాడుతూ, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కోసం సర్వం త్యాగం చేసి నిరాశ్రయులవుతున్న నిర్వాసితులు అభివృద్ధి లేక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. మండలంలోని కొత్తూరు గ్రామంలో నివాసిస్తునటువంటి 62 కుటుంబాలకు చెందిన నిర్వాసితులు, ఇల్లులు మొత్తం తాటి ఆకులు,గడ్డి ఇల్లులు ఎండకు ఎండి వానకు తడిచి పడిపోయే పరిస్థితిలో ఉన్నాయి అని అందులో బిక్కుబిక్కుమంటూ భయపడుతూ నివాసిస్తున్నారని, కొత్తగా ఇల్లులు నిర్మించుకోవాలంటే ముంపులో ఉంది, ఎప్పటికైనా ఖాళీ చేయాల్సిందే అని అధికారులు చెప్పడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నారని అన్నారు. వారి బాధలు అర్థం చేసుకుని ప్రభుత్వం వారికి మర్రిపాడు ఆర్%ఒ%ఆర్ కాలనిలో నిర్మించిన ఇళ్లలను మౌలిక సదుపాయాలు కాంటూర్ లెక్కలతో సంబంధం లేకుండా వారికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం వైసీపీ ఇంచార్జి రాజ్యలక్ష్మి పోలవరం అడ్మినిస్ట్రేషన్ అధికారి ఇలాఖ్యతో ఫోన్లో మాట్లాడి కొత్తూరు నిర్వాసితులకు వెంటనే వారికి కేటాయింపు చేసిన గృహాలకు ఆలోట్ మెంట్ ఆర్డర్ ఇచ్చి మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు, వెంటనే సమస్య పరిష్కారం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నిర్వాసితులు మిడియం తిరపతమ్మ,సోడే సత్యవతి, కొండ్రు నరసింహారావు, సరియం హరినాద్, మౌనిక,రాము,ఊకె ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## 'మేము సిద్ధం- మా బూత్ సిద్ధం'

**జీలుగుమిల్లి మార్చి 14 (శ్రీచక్ర) :**




జీలుగుమిల్లో 'మేము సిద్ధం- మా బూత్ సిద్ధం' వైసీపీని మళ్లీ అధికారంలోకి తీసుకువచ్చేందుకు ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాల్సిన తరుణం ఆసన్నమైందని ఆ పార్టీ పోలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. జిలుగుమిల్లిలో గురువారం పార్టీ శ్రేణులతో ఆయన సమావేశం నిర్వహించారు. బూత్ ఇన్చార్జుల రీజినల్ కోఆర్డినేటర్ బీవీఆర్ చౌదరి మాట్లాడుతూ.. సంక్షేమ పాలన కొనసాగాలంటే మళ్లీ వైసీపీని గెలిపించేందుకు పార్టీ శ్రేణులంతా సిద్ధంగా ఉండాలని సూచించారు.

## ద్విచక్ర వాహనంతో విద్యుత్ స్తంభాన్ని కొట్టి యువకుడు మృతి

**జీలుగుమిల్లి, మార్చి 14 (శ్రీచక్ర) :**





జీలుగుమిల్లి మండల పరిషత్ కార్యాలయం సమీపంలో జాతీయ రహదారి పై రోడ్డు ప్రమాదంలో గ్రామానికి చెందిన పాలోజి భరత్ 26 సంవత్సరాలు యువకుడు ప్రైవేట్ ఎలక్ట్రిషన్ బుధవారం రాత్రి ద్విచక్ర వాహనంతో విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టి సంఘటన స్థలంలోనే మృతి చెందాడు రాత్రి సమయం కావడంతో అటువైపుగా ఎవరు గమనించకపోవడంతో అధిక రక్తం పోవడంతో సంఘటన స్థలంలోనే మృతి చెందాడు మృతునికి భార్య ఒక మూడు నెలల కుమారుడు తల్లిదండ్రులు కలరు మృదు సోభావిగా గ్రామంలో ప్రతి ఒక్కరు పిలిస్తే పలికే విధంగా ఉండే యువకుడు భరత్ మృతి గ్రామంలో ఒక్కసారిగా విషాదఛాయలు అలుముకున్నాయి రాత్రి సమయంలో అందరూ చూసిన వ్యక్తి ఉదయానికి మృతి చెందాడని సంఘటనతో గ్రామంలో ప్రతి ఒక్కరు హృదయాలను కాల్చివేసింది . తన ఆత్మకు శాంతి కలగాలని కుటుంబ సభ్యులు స్నేహితులు మరియు బంధుమిత్రులు కోరుకుంటునారు.

# కుక్కునూరులో ఘనంగా జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





- **జనసేన స్తూపం వద్ద జెండా ఆవిష్కరణ**
- **ప్రత్యేక ఆకర్షణగా పాల్గొన్న టీడీపీ, బీజేపీ పార్టీలు**
- **ఉమ్మడి అభ్యర్థి ఎవరికిచ్చిన కట్టుబడి పని చేస్తాం**

**కుక్కునూరు, మార్చి 14 (శ్రీచక్ర) :**

మండల కేంద్రంలో స్థానిక జనసేన పార్టీ ఆధ్వర్యంలో జనసేన పార్టీ స్థాపించి పది వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మిత్ర పక్షాలైన టిడిపి,బిజెపి నాయకులతో కలిసి ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముందుగా సభ స్థలి నుండి కార్యకర్తలతో కలిసి ద్విచక్ర వాహనాలతో ర్యాలీ గా వెళ్లి స్థానిక జనసేన స్థూపం వద్ద ఆ పార్టీ మండల నాయకుడు ములిశెట్టి యుగంధర్ జెండా ఆవిష్కరించారు. అనంతరం సభా ప్రాంగణంకు చేరుకొని మిత్రపక్ష నాయకులు తెలుగుదేశం, బిజెపిలతో కలసి కేక్ కట్ చేసి, మిఠాయిలు అనంతరం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో యుగంధర్ మాట్లాడుతూ జనసేన పార్టీ ప్రజల ఫక్షన పోరాటానికి, రాష్ట్ర సమాజ శ్రేయస్సు కోసం ఉన్నతమైన ఆశయంతో విలువలు తో కూడన రాజకీయం చేయటానికి జనసేన పార్టీ పవన్ కళ్యాణ్ స్థాపించారని ,ఈ వైసీపీ అరాచక పరిపాలన అంత అవ్వాలంటే వైసీపీ వ్యతిరేక ఓటు చీలకూడదని ఉద్దేశంతో తనని తాను తగ్గించుకొని మూడు పార్టీల కలయిక కోసం కృషి చేశారని తెలిపారు. ఆ తర్వాత తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ములిశెట్టి నాగేశ్వరావు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ వ్యక్తిత్వం నిజాయితీ ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమని, మా అధ్యక్షుడు చంద్రబాబు అక్రమంగా అరెస్టు చేసిన కష్ట కాలంలో మీకు నేనున్నానని ధైర్యంగా ముందుకు వచ్చి పొత్తు ప్రకటించారని కొనియాడారు. అనంతరం బిజెపి పార్టీ మండల కోశాధికారి వాడపల్లి లక్ష్మాచార్యులు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ అవినీతి పార్టీలు దగ్గర చేరనీయ్యాడని, నిజాయితీకి నిలువెత్తు రూపమైన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ లాంటి వ్యక్తులతో మాత్రమే మాత్రమే ఎన్ డి ఏ లో చేర్చుకుంటారని, అధికారం డబ్బు కోసం ప్రాకులడరని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నుండి ములిశెట్టి యుగంధర్ మంత్రి గోపాల కృష్ణ, మోదుంపురపు వెంకన్న బాబు, లక్ష్మణ స్వామి,జనసేన వార్డ్ మెంబెర్ గాడిద వెంకటేశ్వర్లు, చల్ల కోటీశ్వరరావు ఆవుల శ్రీను, కిరణ్,రాఘవ, గంధం నాగరాజు,జక్కుల రామకృష్ణ, జగదీశ్, సీతారామయ్య, నరసింహ రావు తెలుగుదేశం పార్టీ నుండి ములిశెట్టి నాగు, సీనియర్ నాయకులు కోటగిరి సత్యనారాయణ, ముప్పాల శివయ్య, కరి వెంకటేశ్వరరావు కుంజా భద్రం,తెలుగు మహిళా వనమా భాగ్యలక్ష్మి, గారటం రమణ, బిజెపి నుండి కోశాధికారి లక్ష్మణ చారి, గిరిజన మోర్చ వెంకట్,రామాచారి, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ ఆసరా చెక్క పంపిణి

**కుక్కునూరు, మార్చి 14 (శ్రీచక్ర) :**

ఈరోజు కుక్కునూరు మండలంలో పోలవరం శాసనసభ్యులు తెల్లం బాలరాజు, మరియు నియోజకవర్గ సమన్వయకర్త తెల్లం రాజ్యలక్ష్మి బాలరాజు పలు ప్రారంభోత్సవాలులో పాల్గొని అనంతరం వైయస్సార్ ఆసరా కార్యక్రమంలో పాల్గొని అక్క చెల్లమ్మలకు చెక్కులు పంపిణి చేసారు. ముందుగా కుక్కునూరు సచివాలయం.2 పరిధి నల్లకుంట గ్రామంలో సచివాలయం, రైతు భరోస కేంద్రం, దాచారం సచివాలయం పరిధిలో సచివాలయం, రైతు భరోసా కేంద్రం, విలేజ్ క్లినిక్, మారేడుబాక సచివాలయం పరిధి కివ్వాక ఆర్ %ఒ% ఆర్ కాలనీలో సచివాలయం, రైతు భరోస కేంద్రం, విలేజ్ క్లినిక్, మాధవరం సచివాలయం పరిధిలో సచివాలయం, రైతు భరోస కేంద్రం ,విలేజ్ క్లినిక్, కుక్కునూరు సచివాలయం పరిధిలో సచివాలయం, రైతు భరోస, హాట్ బజార్ కేంద్రాలను నూతనంగా ప్రారంభించారు. ఈ సందర్భాగా వారు మాట్లాడుతూ ప్రతి సచివాలయం పరిధిలో 82 లక్షల రూపాయల వ్యయంతో నూతన సచివాలయం, రైతు భరోస కేంద్రాలు, హెల్త్ క్లినిక్ సెంటర్లను గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై.యస్ జగన్ మోహన్ రెడ్డి అదేశాల మేరకు సుందరంగా నిర్మించుకున్నాం అని, దీనివలన పరిపాలన ప్రజల వద్దకుచేరి అన్ని సర్టిఫికేట్స్ తగిన సమయాలలో సక్రమంగా పెదప్రజలకు అందుతున్నాయి అని అన్నారు, గతంలో ఇటువంటి వ్యవస్థ లేకపోవటం వలన ఆఫీసులు చుట్టూ తిరిగి తిరిగి కాళ్ళు అరిగిపోయి అలిసిపోయేవారు అని అన్నారు ఇప్పుడు మన ప్రభుత్వంలో అటువంటి ఇబ్బంది లేకుండా సక్రమంగా సచివాలయ వ్యవస్థ పని చేస్తుంది అని అన్నారు.అనంతరం కుక్కునూరు స్థానిక పరిషత్ కార్యాలయం వద్ద కుక్కునూరు సర్పంచ్ రావు మీనా వినోద్ అద్యక్షతన ఏర్పాటు చేసిన వైయస్సార్ చేయూత కార్యక్రమంలో పాల్గొని అక్క చెల్లమ్మలకు ఆసరా చెక్కులను పంపిణి చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి నవరత్న పథకాలలో భాగంగా 45 నుండి 60 సంవత్సరాల లోపు అక్క చెల్లమ్మలకు ఇచ్చిన హామీ ప్రాకారం వైయస్సార్ చేయూత వరసగా నాలుగో ఏడాది అందించారు అని, రాష్ట్ర వ్యాప్తంగా 26,98,931 మంది అక్కచెల్లమ్మలకు రూ? 5'060.49 కోట్ల ఆర్థిగా సాయాన్ని వారి ఖాతాలో జమచేశారు అని అన్నారు. ఈ సంవత్సరం అందించిన ఆర్థిక సాయంతో కలిపి ఇప్పటివరకు 33,14,916 మంది పేద అక్కచెల్లమ్మలకు తద్వారా దాదాపు కోటి మంది జనాభాకు మేలుకలిగిస్తూ, మన ప్రభుత్వం ఈ ఒక్క పథకం ద్వారానే దాదాపుగా అందించిన మొత్తం19,189.60 కోట్లరూపాయలు అని అన్నారు. అందులో భాగంగా పోలవరం నియోజకవర్గం మొత్తం 19,063 మంది లాబ్ది దారులకు 35,647,810 రూపాయల కోట్లు నేరుగా వారి ఖాతాలోకి జమ అయ్యాయి అని, ఒక కుక్కునూరు మండలంలో 2523 మంది అక్క చెల్లమ్మలకు 18,750 రూపాయల చొప్పున ఈ సంవత్సరం అందిస్తున్న మొత్తం లాబ్ది 4,73,06,250 కోట్ల రూపాయలు అని, ఇంత మొత్తాన్ని ఎప్పుడు ఏ ప్రభుత్వం అక్కచెల్లమ్మలకు ఇవ్వలేదు అని, ఒక్కరికి 18750 రూపాయలు ఇవ్వటం వలన చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ ఎవ్వరి కాళ్ళ వద్దకు వెళ్ళకుండా జీవనం సాగిస్తున్నారు అని అన్నారు. అలాగే ఇక్కడికి వచ్చిన అక్క చెల్లమ్మలు అందరూ ఒక్కటి గుర్తు పెట్టుకోవాలి అని, జగన్ మోహన్ రెడ్డి అధికారంలో వచ్చిన తరవాత అక్కచెల్లమ్మలకు 122 సార్లు బటన్ నొక్కి లబ్ది సొమ్మును ఖాతాలోకి జమచేశారు అని, కేవలం మీరు రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తు మీద నొక్కి ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను, ఎంపీ అభ్యర్థిగా కారుమూరి సునీల్ కుమార్ ఆశ్వీర్వదిస్తే మరెన్నో కొత్త కొత్త సంక్షేమ పథకాలతో మీ ముందుకు తీసుకు వస్తాం అని తెలియచేసారు. ఎన్నికలు దగ్గరపడుతున్న తరుణంలో జగన్అన్న మీద గెలవలేక ఒంటరిగా ఎదురించే దమ్ము ధైర్యం లేక గంజిరెద్దులను ఆడించే వాళ్ళు జోలెపట్టుకొని వచ్చినట్లుగా అన్ని పార్టీలు ఒక్కటి అయ్యి గుంపులు గుంపులుగా ఓట్లు అడగటానికి ఇంటిముందుకు వస్తారు అని, వచ్చిన ప్రతి ఒక్కరిని జగన్ అన్న వచ్చాక మాకు అర్హత కలిగిన అన్ని సంక్షేమ పథకాలు అందించారు అని, మీరు అధికారంలో ఉన్నప్పుడు ఏమి ఇచ్చారో చెప్తే మీకు ఓటు వేస్తాం అని నిలతియ్యండి అని అన్నారు. అనతరం కుక్కునూరు మండలంలో ఉన్న నిర్వాసితులు చెప్పిన సమస్యలను ఓపికగా విని సంభదిత అధికారులతో చరవాణిలో మాట్లాడి సమస్యను వెంటనే పరిష్కరించాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కుక్కునూరు సర్పంచ్ రావు మీనా వినోద్, ఎంపీపీ చేబ్రోలు గీతావాణి, కుక్కునూరు తహసీల్దార్ అచ్చుత కుమారి,ఎంపిడిఓ నరసింహారావు, వైస్ ఎంపీపీలు తాండ్ర రాజేష్, గాడిద రామచంద్రం, అన్ని పంచాయితిల సర్పంచులు, ఎంపీటీసీలు, ఏఎంసీ డైరెక్టర్ లు,వార్డు మెంబర్లు, మండల నాయకులూ, కార్యకర్తలు, జేసియస్ కన్వీనర్స్, గ్రామా,సచివాలయాల కన్వీనర్స్, సోషల్ మీడియా కన్వీనర్స్, అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.






# చిల్లకూరు జాతీయ రహదారిపై బూదనం టోల్ ప్లాజా వద్ద రోడ్డు ప్రమాదం

**గూడూరు రూరల్, మార్చి 14 (శ్రీ చక్ర) :**

ఆగి ఉన్న బస్సును వెనుక వైపు నుండి కారు వేగంగా ఢీకొట్టడంతో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు గిద్దలూరు నుండి చెన్నై వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు పంచర్ కావడంతో బస్సు వెనకాల జాకీ కోసం వెళ్లిన డ్రైవర్ ను కారు ఢీకొట్టడంతో బస్సు డ్రైవర్ మృతి చెందాడు..కారులో ప్రయాణిస్తున్న వారిలో ఒకరు మృతి చెందగా మరో ముగ్గురు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి తాడేపల్లిగూడెం కు చెందిన ఒకే కుటుంబానికి చెందినవారు చెన్నైకి వెళ్తుండగా ప్రమాదం చోటుచేసుకుంది ప్రమాదంలో గాయపడ్డ వారిని చికిత్స నిమిత్తం గూడూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు.. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.



# చిన్న వెంకన్న సన్నిధిలో ముప్పిడి వెంకటేశ్వరరావు



**ద్వారకాతిరుమల, మార్చి 14 (శ్రీచక్ర) :**

కొవ్వూరు నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థిగా ముప్పిడి వెంకటేశ్వరరావు పేరుని ప్రకటించడంతో గురువారం ద్వారకా తిరుమల చిన్న వెంకన్న ఆలయాన్ని సందర్శించారు ఈ సందర్భంగా ఆయన టిడిపి జనసేన నాయకులతో కలిసి స్వామి అమ్మవార్లని దర్శించుకున్నారు అనంతరం ఆలయ ముఖ మండపంలో అర్చకులు పండితులతో వేద ఆశీర్వచనం పొందారు.

## పోషణ పక్వాడ కార్యక్రమం ప్రారంభించిన ఐసిడిఎస్ సిడి పిఓ శంషాబేగం



**వెంకటగిరి, మార్చి 14 (శ్రీ చక్ర) :**

వెంకటగిరి మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గర్భిణీ స్త్రీలకు బాలింతలకు పిల్లలకు పోషణ అభియాన్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిసి సిడి పిఓ శంషా బేగం మాట్లాడుతూ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని బంగారు పేట, బొప్పాపురం , పారవోలు, సెక్టర్ లోని అంగన్వాడి కేంద్రాల్లో విస్తృతంగా ఈనెల తొమ్మిది నుండి 23వ తేదీ వరకు పోషణ్ పక్వాడ కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తున్నామనిఈ సందర్భంగా ప్రతి అంగన్వాడి కేంద్రంలోనూ గర్భిణీలకు బాలింతలకు చంటి పిల్లలకు పిల్లల పెరుగుదల ఆరోగ్య పోషణ స్థితిగతులపై ప్రతిరోజు దినచర్యగా రక్తహీనత పోషణ అన్న ప్రాసన్న శ్రీమంతాలు వంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కృష్ణవేణి అంగన్వాడి కార్యకర్తలు ఆయాలు పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## చిల్లకూరు సాయి ప్రసాద్ రెడ్డిని పలకరించిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



**కోట, మార్చి 14 (శ్రీచక్ర) :**

మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నేదురుమల్లి జనార్దన్ రెడ్డి విగ్రహ ఆవిష్కరణకు వాకాడు కు విచ్చేసిన మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చిల్లకూరు సాయి ప్రసాద్ రెడ్డి ని సాయి బాగున్నావా అని పలకరించడం జరిగింది.ఈ ఈ సందర్భంగా కోట మండలం చెందోడు వైసిపి యువ నాయకులు చిల్లకూరు సాయి ప్రసాద్ రెడ్డి ని కోట మండలంలోని స్థానిక వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి నివాసంలో సాయి ప్రసాద్ రెడ్డి కి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి శాలువా కప్పి ముచ్చటగా పలకరించడం జరిగింది.ఈ సందర్భంగా వైసిపి పార్టీ బలోపేతనానికి మీలాంటి యువ నాయకులు చాలా అవసరం సాయి అని చెప్పడం జరిగింది.అనంతరం రానున్న ఎన్నికలకు వైసీపీ పార్టీ తరఫున కష్టపడి పని చేస్తానని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి హామీ ఇచ్చారు.

## రేపటి తరానికి భరోసా జనసేన జెండా

● జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్



**గూడూరు రూరల్, మార్చి 14 (శ్రీ చక్ర) :**

యువతకు ఉపాధి, మహిళలకు రక్షణ, రైతులకు సాయం జనసేన లక్ష్యాలు ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం భావితరాల భవిష్యత్తుకు జనసేన పార్టీ జెండా ఎప్పుడు అండగా ఉంటుందని ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ రావు అన్నారు. జనసేనపార్టీ 11వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం గూడూరు నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ జెండా ఎగురవేసి శుభాకాంక్షలు తెలియచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వార్థ రాజకీయాలకు అతీతంగా విలువలతో కూడిన రాజకీయనికి జనసేన పార్టీ కట్టుబడి ఉంటుందని, మహిళలకు రక్షణ,యువతకు ఉపాధి,రైతులకు సాయం అందించడమే జనసేన పార్టీ ముఖ్య లక్ష్యాలని తెలిపారు. అవినితిలేనీ, అభివృద్ధి ఆంధ్రప్రదేశ్ ను చూడాలని ప్రజలు కలలు కంటే వైసీపీ జగన్ రెడ్డి ప్రభుత్వం మాత్రం అవినీతి,రౌడీయిజం, అరాచక పాలన చేస్తున్నారన్నారు.10 ఏళ్లుగా నియోజకవర్గంలో ప్రజల కోసం ఎన్నో పోరాటాలు చేసి వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం జరిగిందన్నారు. వైసీపీ అరాచక ప్రభుత్వాన్ని కూల్చేందుకు పవన్ కళ్యాణ్ టీడీపీ, బీజేపీతో పొత్తు పెట్టుకోడం జరిగిందని ప్రజలంతా ఉమ్మడి ప్రజా ప్రభుత్వ ఏర్పాటుకు సిద్దంగా ఉన్నారన్నారు.11 ఏళ్లుగా పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి,పార్టీ అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న జనసైనికులకు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం పీఓసీ మోహన్,పట్టణ అధ్యక్షులు ఇంద్రవర్ధన్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పవన్ కళ్యాణ్ పార్టీని ఏర్పాటు చేశారని, ఆయన లక్ష్య సాధనకు అనుగుణంగా నాయకులు,కార్యకర్తలు నడుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు యోగ విష్ణువర్ధన్,సనత్, సాయి కిరణ్,అవినాష్, అనుదీప్,సాయి, మురళి, శంకర్, యశ్వంత్,శివ, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## చంద్రశేఖర్ జన్మదిన వేడుక

**గూడూరు రూరల్, మార్చి 14 (శ్రీ చక్ర) :**

బాలాజీ నగర్ లోని ప్రగతి సేవా సంస్థ ఆఫీస్ నందు కేక్ కట్ చేసి అనంతరం 50 మంది మహిళలకు చీరలు, చికెన్ బిర్యాని ను పంపిణీ చేసి తదుపరి గూడూరు జెడ్ పి బాయ్స్ హై స్కూల్ పదోవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్స్ కి ఉపయోగించుకొనుటకు 70 మందికి ప్యాడ్స్ మరియు ఎగ్జామ్ సెట్ ను అందజేశారు ముఖ్య అతిథిగా హాజరైన రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ మరియు శ్రీ కృష్ణ సేవా సమితి అధ్యక్షులు మయూరి శ్యామ్ యాదవ్ చేతుల మీదుగా అందించడం జరిగింది.తదుపరి కేక్ కటింగ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. అధ్యక్షుడు కడివేటి చంద్రశేఖర్,సెక్రెటరీ చంద్రశేఖర్,జాయింట్ సెక్రటరీ యమహా సుబ్రమణ్యం,ట్రెజరర్ కాటూరు శ్రీనివాసులు,చిల్లకూరు రవూఫ్ హెడ్మాస్టర్ ఎంబి భారతి విద్య కమిటీ చైర్మన్ విజయ్ పి డి వి ఆర్ శివకుమార్ కార్యవర్గ సభ్యులు ప్రభాకర్(రిటైర్డ్ ఎస్సై ), ధయాకర్(ఎక్సైజ్ డిపార్ట్మెంట్), వాచ్ షాప్ రాము,కుమార్ నాయుడు,కోట వెంకటేశ్వర్లు,శివకుమార్ రెడ్డి(శివాని స్టడీ సర్కిల్),వెంకటేశ్వర్లు ,నారాయణ,వెంకట కృష్ణయ్య(ఆర్ వి కన్స్ట్రక్షన్స్),పోతిరెడ్డి పెంచలయ్య,సంచి మునిప్రసద్,నాగరాజు,కృష్ణా రెడ్డి,వాకాటి శీను,శ్యామ్,పురుషా,సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## జీలుగుమిలీలో వైయస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ





**జీలుగుమిల్లి, మార్చి 14 (శ్రీచక్ర) :**

ఈరోజు జీలుగుమీల్లి మండలంలో పోలవరం శాసనసభ్యులు తెల్లం బాలరాజు, మరియు నియోజకవర్గ సమన్వయకర్త తెల్లం రాజ్యలక్ష్మి బాలరాజు పలు ప్రారంభోత్సవాలులో పాల్గొని అనంతరం వైయస్సార్ ఆసరా కార్యక్రమంలో పాల్గొని అక్క చెల్లమ్మలకు చెక్కులు పంపిణి చేసారు. ముందుగా జీలుగుమిల్లి సచివాలయం పరిధి జీలుగుమిల్లి గ్రామంలో రైతు భరోసా కేంద్రం నందు వైయస్సార్ ఆసరా చెక్కులు పంపిణీ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి నవరత్నాల పథకాలలో భాగంగా 45 నుంచి 60 సంవత్సరాల లోపు అక్కాచెల్లెళ్లకు ఇచ్చిన హామీ ప్రకారం వైయస్సార్ చేయూత వరుసగా నాలుగో ఏడాది అందించారు అని రాష్ట్రవ్యాప్తంగా 26,98,931 మంది అక్కా చెల్లెమ్మలకు రూ 5,060.49 కోట్ల ఆర్థిక సహాయాన్ని వారి ఖాతాల్లో జమ చేశారని ఈ సంవత్సరం అందించిన ఆర్థిక సాయంతో కలిపి ఇప్పటివరకు 33,14,916 మంది పేద అక్కాచెల్లెళ్లకు తద్వారా దాదాపు కోటి మంది జనాభాకు మేలు కలిగిస్తూ మన ప్రభుత్వం ఈ ఒక్క పదకం ద్వారా దాదాపు అందించిన మొత్తం 19,189.60 కోట్ల రూపాయలు అని అన్నారు అందులో భాగంగా పోలవరం నియోజకవర్గం జీలుగుమిల్లి మండలంలో రూ 3.55 కోట్ల రూపాయలను 1893 మంది లబ్ధిదారులకు అందించినారు. ఈ కార్యక్రమంలో జీలుగుమిల్లి మండల వైసీపీ అధ్యక్షులు సందా ప్రసాద్, బోధ శ్రీనివాసరెడ్డి, చిట్టి బొమ్మల శ్రీను నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శంకరయ్య కుటుంబాన్ని పరామర్శించిన వైసీపీ నాయకులు

**గూడూరు రూరల్, మార్చి 14 (శ్రీ చక్ర) :**

చెన్నూరు గ్రామం ఎమ్మార్పీఎస్ తిరుపతి జిల్లా అధ్యక్షులు గోవిందు శంకరయ్య అన్న గోవిందు ఈశ్వరయ్య గత ఐదు రోజుల క్రితం స్వర్గస్తులైనారు. ఈరోజు వారి కుటుంబాన్ని వైసీపీ నాయకులు తిరుపతి జిల్లా జెసిఎస్ కోఆర్డినేటర్ వై సనత్ కుమార్, బీసీ నాయకులు ముమ్మడి రాజేష్ యాదవ్,కటికాల శేషగిరి, మైనార్టీ నాయకులు షేక్ కాలేషా పరామర్శించడం జరిగినది. శంకరయ్య కుటుంబ సభ్యులకు ఆ దేవుడు మనో ధైర్యాన్ని ఇవ్వవలసిందిగా ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈరోజు తిరుపతి జిల్లా వైసీపీ అధ్యక్షులు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి తిరుపతి జిల్లా వైసీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది.రాబోయే ఎన్నికలు గురించి జిల్లా అధ్యక్షులు తో మాట్లాడటం జరిగిందని వైసీపీ నాయకులు తెలిపారు. నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ని కలిసిన వారిలో ఎల్లంటి సనత్ కుమార్, కటికాల శేషు, ముమ్మడి రాజేష్ యాదవ్ ఉన్నారు.



## ముత్యాలమ్మ జాతర సందర్భంగా వివిధ శాఖాధికారులతో సమీక్ష సమావేశం



● సమీక్ష సమావేశం నిర్వహించిన ఆర్డీవో కిరణ్ కుమార్

**గూడూరు, మార్చి 14 (శ్రీచక్ర) :**

చిల్లకూరు మండలం తూర్పు కనుపూరు గ్రామం నందు వెలిసియున్న శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి దేవస్థానం నందు మార్చి రెండవ తేదీ నుంచి 5వ తేదీ మధ్యన ముత్యాలమ్మ జాతర సందర్భంగా ఆర్డీవో ఎం కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఈవో కె నవీన్ కుమార్ అధ్యక్షతన వివిధ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్డీవో కిరణ్ కుమార్ వివిధ శాఖ అధికారులతో లక్షల సంఖ్యలో భక్తులు జాతరకి వస్తున్న క్రమంలో తీసుకోవలసిన జాగ్రత్తలను సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. భక్తులకి ఎటువంటి అసౌకర్యం కలగకుండా జాతర సందర్భంగా ఎటువంటి ప్రతి శాఖ అధికారులు వారివారి పరిధిలో తీసుకోవలసిన తగు చర్యలు అన్ని తీసుకోవాలని సూచించారు. జాతరకు వచ్చే భక్తుల రవాణా సౌకర్యార్థం ఏపీఎస్ఆర్టీసీ అత్యధిక బస్సులు ఏర్పాటు చేయాలని జాతరలో తూర్పు కనుపూరు చుట్టుపక్కల గ్రామాలలో మద్యపాన నిషేధం చేపట్టాలని ఆ విధంగా ఎక్సైజ్ శాఖ చర్యలు చేపట్టాలని అదేవిధంగా జాతరలో ఎటువంటి మాదకద్రవ్యాలకు చోటు లేకుండా సెబ్ అధికారులు కూడా చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. ఎటువంటి అనివార్య ఘటనలు జరగకుండా పోలీస్ వారు పటిష్టమైన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. జాతరలో ఎటువంటి విద్యుత్ అంతరాయం కలగకుండా విద్యుత్ శాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. శానిటేషన్ మరియు దేవస్థాన పరిసర ప్రాంతాలలో ఎటువంటి అపరిశుభ్ర విధంగా లేకుండా పంచాయతీ వారు మరియు వీరికి అదనంగా గూడూరు మున్సిపాలిటీ నుంచి కొంతమంది స్టాఫ్ ను నియమించడం జరుగుతుందని దేవస్థానం ఆవరణలో పరిశుభ్రంగా ఉండే విధంగా వీరందరూ తగు ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. అన్ని డిపార్ట్మెంట్లను దేవాదాయ శాఖ వారు కోఆర్డినేట్ చేసుకొని ముత్యాలమ్మ జాతర ఆహ్లాదకరమైన వాతావరణంలో జరిగే విధంగా కృషి చేయాలని అన్నారు. గూడూరు డిఎస్పి సూర్యనారాయణ రెడ్డి పాల్గొని బందోబస్తుకు కావలసిన తగిన ఏర్పాట్లు చేసుకునే విధంగా ప్రణాళిక రూపొందించుకుందామని ముత్యాలమ్మ జాతరలో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలకు తావు లేకుండా తగు ఏర్పాట్లు చేయడం జరుగుతుందని అన్నారు. ముత్యాలమ్మ దేవస్థానం చైర్పర్సన్ సిద్దారెడ్డి ఇంద్రసేనమ్మ మాట్లాడుతూ భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానం ఏర్పాట్లు చేస్తుందని భక్తులు సౌకర్యార్థం అనేక ఏర్పాట్లు చేయడం జరుగుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ సిబ్బంది రెవెన్యూ పంచాయతీ పోలీస్ సెబ్ ఆర్ అండ్ బి విద్యుత్ శాఖ ఎక్సైజ్ మరియు వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# నవరత్నాలు పేదలందరికీ ఇళ్ళు

**స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ**

**గూడూరు, మార్చి 14 (శ్రీ చక్ర) :**

గూడూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో నవ రత్నాలు పేదలందరికీ ఇళ్ళు కార్యక్రమంలో భాగంగా మహిళలకు ఇంటి పట్టాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ,వైకాపా సీఈసీ సభ్యుడు ఎల్లసిరి గోపాల్ రెడ్డి,ఆర్డీవో కిరణ్ కుమార్ తదితరుల చేతుల మీదుగా మహిళలకు రిజిస్ట్రేషన్ చేసిన ఇంటి పట్టాలు పంపిణీ చేశారుఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ మాట్లాడుతూ...మా అక్కా చెల్లెమ్మల సంతోషంగా ఉండడమే తన లక్ష్యమని సీఎం జగన్ చెబుతున్నట్లుగా..మహిళలకు అనేక సంక్షేమ పథకాలు అందజేస్తున్నారన్నారు. ఆ ఆనందం మీలో కనిపిస్తోందని తెలిపారు. ఇంటి పట్టాలు లేకుంటే అనేక సమస్యలు ఎదురయ్యాయని,పలువురు కూడా తనవద్దకు వచ్చి సమస్యలు చెప్పుకున్నారన్నారు. ప్రస్తుతం స్దలాలకు ఇంటి పట్టాలను పక్కాగా ఇస్తుండడంతో ఎలాంటి ఇబ్బందులు ఉండవని పేర్కొన్నారు. మహిళాభివృద్ధికి సీఎం జగన్మోహన్ రెడ్డి అమ్మఒడి, ఆసరా,చేయూత,సున్నా వడ్డీ ఇలా అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని గుర్తు చేశారు. ప్రతి మహిళ సంతోషంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి ఉద్దేశ్యమని దేవసేనమ్మ వివరించారుఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు చేవూరి విజయమోహన్ రెడ్డి,తహసిల్దార్ కరుణ కుమార్,కమిషనర్ వెంకటేశ్వర్లు,నాయకులు మల్లు విజయ కుమార్ రెడ్డి,బాబు రెడ్డి,మహేంద్ర రెడ్డి,జమ్మల వాసు,గోపాల్ యాదవ్, సాయి తదితరులు పాల్గొన్నారు.



# రైతు ఉద్యమంతో బీజేపీ పతనం ప్రారంభం

**పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి**

**గూడూరు రూరల్, మార్చి 14 (శ్రీ చక్ర) :**

దేశంలో మలి విడత రైతు ఉద్యమంతో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ పతనం ప్రారంభమైందని వామపక్ష నాయకులు అన్నారు. గురువారం గూడూరులో రైతు ఉద్యమానికి మద్దతుగా గూడూరు పట్టణంలో సీపీఐ, సీపీఎం, సీపీఐఎంఎల్, వ్యకాస, రైతు సంఘం, ఏఐటీయూసీ, సీఐటీయూ, ఆటో యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం టవర్ క్లాక్ సెంటర్లో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సీహెచ్. ప్రభాకర్ మాట్లాడుతూ ఏడాదిపాటు ఢిల్లీ సరిహద్దుల్లో రైతులు తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని దీక్షలు చేపట్టారన్నారు. కేంద్ర పాలకులు దిగి వచ్చి సమస్యల పరిష్కారానికి లిఖితపూర్వక హామీ ఇచ్చారని తెలిపారు. అయితే ఆ హామీ కాగితాలకే పరిమితమయిందన్నారు. ఏ ఒక్క సమస్యా పరిష్కారానికి నోచుకోలేదన్నారు. దీంతో ఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో మలివిడత రైతు పోరాటం ప్రారంభమైందన్నారు. ఈ పోరాటానికి మద్దతుగా గూడూరు పట్టణంలో వామపక్షాలు, కార్మిక సంఘాలతో కలిసి నిరసన కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. సీపీఎం పట్టణ కార్యదర్శి జోగి శివకుమార్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం లేదన్నారు. ఇన్ పుట్ సబ్సిడీ కూడా ఇవ్వకుండా రైతులు మలమలా మాడిపోయేలా ప్రభుత్వ చర్యలు ఉన్నాయన్నారు. సీపీఐఎంఎల్, ఏఐకేఎంయూ ఉమ్మడి నెల్లూరు జిల్లా అధ్యక్షులు డీపీ. పోలయ్య మాట్లాడుతూ రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరకోసం, మూడు నల్ల చట్టాల రద్దు, ఏడాది పోరాటంలో చనిపోయిన 750 రైతు కుటుంబాలకు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జీ. శశి కుమార్, పట్టణ కార్యదర్శి షేక్ కాలేషా మాట్లాడుతూ ఇచ్చిన హామీలను నెరవేర్చని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. నల్ల చట్టాలు రద్దు చేస్తామని, ఎన్ఆర్సీ, సీఏఏను ఆమలు చేయమన్న ప్రధాని ఎన్నికల ముందు హడావిడిగా సీఏఏ తీసుకొచ్చి మైనారిటీ వర్గాల ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు ఎంబేటి చంద్రయ్య, సీఐటీయూ నాయకులు బీవీ. రమణయ్య మాట్లాడుతూ రైతు ఉద్యమంతో బీజేపీ పతనం ప్రారంభమైనట్లు తెలిపారు. వెంటనే కేంద్రం స్పందించి రైతుల న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలన్నారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అంతకుముందు కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టీయూ ఉమ్మడి నెల్లూరు జిల్లా సెక్రటరీ కే. రమేష్, ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు ఎంబేటి చంద్రయ్య, కే. నారాయణ, సీపీఎం నాయకులు సురేష్, ప్రసాద్, రమణయ్య, బీ. చంద్రయ్య, టీవీ. రెడ్డి, విద్యానగర్ ఆటో స్టాండ్ అధ్యక్షుడు శేషయ్య, గౌరవాధ్యక్షులు భాస్కర్, నాయకులు రవి, అనిల్, చెంగయ్య, ప్రభాస్, మస్తాన్, నజీర్ భాయ్, వెంకటేష్, చంద్ర, మణి, పవన్, శ్రీనాధ్, సవటపాలెం స్టాండ్ నాయకులు కృష్ణ, కుమార్, శేఖర్, సురేష్, జీలానీ, శ్రీను, సుబ్రమణి, గణేష్, రమేష్, మహేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## వైసీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి,రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు లను కలిసిన కేశవరం వైసీపీ నాయకులు



**కోట, మార్చి 14 (శ్రీ చక్ర) :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ కొర్నా వెంకట నారాయణ రావు తో కలిసి వైస్సార్సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి ని, రాజ్యసభ సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డి,రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు లను నెల్లూరులో కేశవరం పంచాయతీ వైస్సార్సీపీ నాయకులు,సర్పంచ్ భర్త వైసీపీ సీనియర్ నాయకులు శ్రీరామ్ గురుస్వామి,చిట్టేడు సొసైటీ మాజీ చైర్మన్ ఉలవకాయల ప్రసాద్,విగ్రహాల రఘురామయ్య,గంపల చిరంజీవి,కంటేపల్లి రమేష్%జ%,మొదలైన వారు మర్యాద పూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛమును అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా 56 బీసీ కార్పొరేషన్ల ద్వారా ఎన్నికకాబడిన చైర్మన్లు అందరూ జగన్మోహన్ రెడ్డి ప్రజార%శీ%జక పాలన గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని విజయసాయి రెడ్డి సూచించడం జరిగింది.

## శంఖారావం - సూపర్ 6 పథకాలు ఇంటింటికి ప్రచారం



**గూడూరు, మార్చి 14 (శ్రీ చక్ర) :**

చిల్లకూరు మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర రెడ్డి, క్లస్టర్ 7 ఇంచార్జ్ పూడిపర్తి ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో పాలిచర్ల వారిపాలెం గ్రామం నందు స్థానిక నాయకులు వెళగపూడి ప్రదీప్ కుమార్, వరిదిరెడ్డి వేణు గోపాల్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, కరీముల్లా ఏర్పాటు చేసిన కార్యక్రమం లో భాగంగా ప్రజలను కలసి రాష్ట్ర ప్రభుత్వ ఆరాచక పాలన గురించి తెలుపుతూ.... బాబు సూపర్ 6 పథకాలు గురించి వివరిస్తున్న పాశిం సునీల్ కుమార్, మాజీ శాసన సభ్యులు %ు% నియోజకవర్గ ఇంచార్జ్ గత ప్రభుత్వ హయాంలో 7 కోట్లకు పైగా రూపాయలతో అభివృద్ధి పనులు చేసాము 44 లక్షల రూపాయలతో 9 సీ సీ రోడ్లు వేసాము చంద్రన్న బీమా ద్వారా 3 మందికి 7 లక్షల 60 వేలు అందించాము. 20 లక్షల రూపాయలతో పంచాయతి భవనం,స్మశాన వాటిక నిర్మించాము ఈ ప్రభుత్వ హయాంలో ఒక అభివృద్ధి పని కూడా జరగలేదు అభివృద్ధి జరగాలంటే తిరిగి మరల తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని అన్నారు.

## తెలుగుదేశం కార్యకర్తకు చేయూతనిచ్చిన మట్టం శ్రావణి



**గూడూరు, మార్చి 14 (శ్రీ చక్ర) :**

గూడూరు పట్టణం :- చెన్నూరు - సీత వీధి నందు గుండె ఆపరేషన్ చేసుకుని ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న పార్టీ కార్యకర్త పాతాల శ్రీనివాసులు కుటుంబానికి మందుల ఖర్చు నిమిత్తం మాజీ శాసన సభ్యులు,పాశిం సునీల్ కుమార్ అందించిన 6000 వేల రూపాయుల ఆర్థిక సహాయం ను అందిస్తున్న స్థానిక నాయకులు మట్టం శ్రావణి రెడ్డి తదితరులు.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**